నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
మంగళవారం ఏప్రిల్ 23, 2024 www.navatelangana.com

తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలోని వెలిమినేడు గ్రామంలో వర్షం కారణంగా తడిసిపోయిన వడ్లను మార్కెట్‌లో సీపీఐ(ఎం) నాయకులు సోమవారం పరిశీలించారు. వెలిమినేడు ఎంపీటీసీ, ఎంపీ టీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు దేశబోయిన స్వరూప నర్సింహ మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా మార్కెట్లో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్‌చేశారు.తడిసిన ప్రతిగింజనూ కొనాలని కోరారు.అదేవిధంగా పండ్ల తోటలు రాలి నష్టపోయిన రైతులకు కూడా వెంటనే పరిహారమివ్వాలనికోరారు. నీరు లేక పంట ఎండిన రైతులకు కూడా నష్టపరిహారమివ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అరూరు శ్రీను, గ్రామ కార్యదర్శి పంది నరేష్, నెల్లికంటి నర్సింహ, సుర్కంటి బుచ్చిరెడ్డి, పాపిరెడ్డి, గోలి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-పెద్దవూర

మండల పరిధిలోని గర్నెకుంట గ్రామానికి చెందిన బొంగరాల రజిత గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకొని సోమవారం మృతురాలి కుటుంబానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అండగా నేనుంటా అంటూ ఆర్థిక సహాయం అందజేసి మానవతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ ఎంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ శాగం శ్రావణ్ కుమార్ రెడ్డి, చింతపల్లి మాజీ సర్పంచ్ ప్రభావతి సంజీవరెడ్డి మాజీ యంపిపి మాజీ తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, గడ్డం సజ్జన్, కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, వంగాల భాస్కర్ రెడ్డి, తేరా అఖిల్ రెడ్డి మరియు గర్నెకుంట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ చట్టాన్ని తీసుకొచ్చిన సీపీఐ(ఎం)

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు నివాసమున్నచోటనే పని కల్పించాలని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి సీపీఐఎం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చిందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి. పేర్కొన్నారు. మండలకేంద్రంలోని పెద్దచెరువులో పనిచేస్తున్న ఉపాధికూలీలకు సోమవారం సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్‌ను గెలుపును కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేయాలని ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు పట్టణ ప్రాంతాలకు వలసలు పోకుండా నివారించేందుకు సీపీఐ(ఎం) పోరాటం చేసి ఉపాధి హామీచట్టాన్ని రూపొందించిందని కార్మికులకు



వివరించారు.ఎండాకాలం వేసవి తాపాన్ని తట్టుకునే విధంగా ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాల్సిన అధికారులు పట్టించకపోవడం శోచనీయమన్నారు.చెరువులో మట్టి త్రవ్వకం చేసి రైతుల పొలాల్లో తరలించాల్సిన అవసరం ఉందన్నారు.కొంతమంది అధికారుల కక్కుర్తితో రైతుల ముసుగులో అక్కడక్కడ ఇటుకబట్టీలకు అమ్ముకుంటున్నారని చెప్పారు. అధికారులు ఇట్టి విషయాన్ని గమనించి ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడవకుండా కూలీలకు సకాలంలో డబ్బులను అకౌంట్‌లో జమ చేయాలని, పనిచేసే చోట మంచినీటి సౌకర్యం నీడ తీర్చుకోవడం కోసం నీడను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కూలీలకు పనిచేయడానికి గడ్డపారలు ,పారలు, టెంకలు ప్రభుత్వం సరఫరా చేయాలని, గడ్డపారను మోనా పెట్టించడానికి అదనంగా డబ్బులు చెల్లించాల్సిన రుసుము రావడంలేదని కూలీలు పేర్కొంటున్నారని చెప్పారు.మూడు నెలలుగా కూలి డబ్బులు అకౌంట్‌లో జమ కావడం లేదని కూలీలు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్.వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకుపెద్దులు, సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి చింతపల్లి బయన్న ,పట్టణ కార్యదర్శి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో బీఆర్ఎస్‌కు షాక్

- మాజీ మున్సిపల్ చైర్మెన్, మున్సిపల్ కౌన్సిలర్లు రాజీనామా

నవతెలంగాణ-మిర్యాలగూడ

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఎన్నికల ప్రచారహోరు జరుగుతుండగా సోమవారం మిర్యాలగూడలో బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలినట్లు అయింది. మిర్యాలగూడ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఒక్కొక్కరు పార్టీని వీడుతుండడంతో పార్టీ నాయకులు, శ్రేణులు అయోమయానికి గురవుతున్నట్లు రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మిర్యాలగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ గార్లపాటి నిరంజన్ రెడ్డి, అభ్యాస్ విద్యాసంస్థల చైర్మన్, మిర్యాలగూడ 25వ వార్డు కౌన్సిలర్ వంగాల నిరంజన్ రెడ్డి, మిర్యాలగూడ పట్టణ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఎండి మదర్ బాబా, నీటి సంఘం మాజీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం బిఆర్ఎస్ పార్టీని(రాజీనామా చేసినట్లు) వీడుతున్నట్లు విలేకరుల సమావేశంలో ప్రకటించారు. జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డినీ



గెలిపించేందుకు కృషి చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ గార్లపాటి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రఘువీర్ రెడ్డి గెలుపు కోసం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు పర్యటిస్తామని తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్ వంగాల నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) నాయకత్వంలో పనిచేసేందుకుగాను బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ జిల్లా సీనియర్ నాయకులు మదర్ బాబా, నీటి సంఘాల మాజీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి, మునీర్,గౌస్ ఖాన్, తులసి, జావిద్, తదితరులు పాల్గొన్నారు.

మునుగోడులో కదం తొక్కిన కమ్యూనిస్టులు

- జహంగీర్‌కు ఘనస్వాగతం పలికిన జిల్లా, మండల కమిటీ సభ్యులు
- డప్పు, కోలాట కళాకారులతో మారుమగిన మునుగోడు
- అంబేద్కర్‌కు పూలమాలలేసి ..కార్మికుల కష్టాలు తెలుసుకున్న జహంగీర్

నవతెలంగాణ-మునుగోడు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎర్రజెండాకు ఒక చరిత్ర ఉంది. భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం సాగిన పోరులో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరులను స్మరించుకుంటూ మళ్లీ ఎర్రజెండాకు వన్నెతెచ్చే విధంగా సీపీఐ(ఎం) ప్రతి ఎన్నికల సమరంలో పోటీ పడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థులకు ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుంది.దీంతో రాబోయే రోజుల్లో ఎర్రజెండా రాజ్యం రావడం ఖాయం అనే విధంగా ఉంది. సోమవారం మునుగోడు మండలంలో సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ ప్రచారానికి రావడంతో జిల్లా , మండల కమిటీ ఆధ్వర్యంలో జహంగీర్‌కు ఘనస్వాగతం పలికారు. మునుగోడు మండల కేంద్రంలోని వీధివీధినా డప్పు కోలాటం బృందాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించి స్థానిక స్థానిక చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు ప్రచారరథం చూసి ప్రజాసమస్యల పైన పోరాడే ఎర్రజెండా నాయకుడి కోసం ఎదురొచ్చి స్వాగతం పలికి ఈ ఎన్నికల సమరంలో గెలిచేది మీరే అంటూ దీవించారు. అనంతరం మునుగోడు పెద్దచెరువులో ఉపాధి కార్మికుల వద్దకు వెళ్లి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధిహామీ చట్టం అమలు కోసం ఎర్రజెండా చేసిన పోరాటాలను ఉపాధి కార్మికులకు వివరించారు. ఉపాధి కార్మికులంతా ఎర్రజెండాకే ఓటు వేస్తామని కార్మికులంతా ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ,



డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, డీవైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు గడ్డం వెంకటేశ్, జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి, పద్మ, కొండ వెంకన్న, మునుగోడు మండల కార్యదర్శి మిర్యాల భరత్, సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, మండల కమిటీ సభ్యులు యాస రాణి శ్రీను, వేముల లింగస్వామి, సాగర్ల మల్లేష్, యాట యాదయ్య, కట్ల లింగస్వామి, యసరాణి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ డిప్లమా కోర్సు నందు ప్రవేశాల కొరకు దరఖాస్తులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

అనాథ, పాక్షిక అనాథ, నిరుపేద, తల్లిదండ్రుల నిర్లక్ష్యానికి గురైన, అక్రమ రవాణాకు గురైన బాధిత బాలికల కొరకు ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా నేరుగా దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల, హైదరాబాద్ నందు 2024-2025కు సంబంధించి అడ్మిషన్ల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఐసీడీఎస్ పీడీ సక్కుబాయి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కోర్సుల నందు చేరడానికి, ప్రస్తుత విద్యా సంవత్సరములో 10వ తరగతి పూర్తి చేసిన ఆసక్తి గల వారు తల్లిదండ్రుల మరణ ధృవీకరణపత్రం (అనాథబాలిక అయితే)కులం ధృవీకరణ (అనాథబాలికలకు అవసరం లేదు). ఆదాయ ధృవీకరణ (అనాధ బాలికలకు అవసరం లేదు),స్టడీ సర్టిఫికెట్, బోనఫైడ్ సర్టిఫికెట్,పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు (2)లతో మే 20వ తేదీలోపు బాలరక్ష భవన్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, ఆర్టీసీ బస్టాండ్ వెనుక వీధి, విద్యానగర్ కాలనీ, నల్లగొండ నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.మరిన్ని వివరాలకు 08682- 232923 సంప్రదించాలని పేర్కొన్నారు.

జహంగీర్‌ను గెలిపించండి

నవతెలంగాణ-నకిరేకల్

సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని 5వ వార్డు చీమల గడ్డలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలన సాగిస్తుందని విమర్శించారు.సీపీఐ(ఎం) అభ్యర్థులను పార్లమె ంటుకు పంపిస్తే ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ ఏరియా కార్యదర్శి వంటెపాక కృష్ణ, నాయకులు సాకుంట్ల నర్సింహ,చెన్న బోయిన నాగమణి, చింత వెంకన్న, బుడిగసాలయ్య, వి.రేణుక, పద్మ, ఈశ్వరమ్మ, పూలమ్మ పాల్గొన్నారు.



27 నుంచి సమ్మర్ క్యాంపు తరగతులు



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 27 నుంచి ఫైజే రషీద్ పేరుతో స్థానిక ఉస్మానియా మజీద్‌లో పిల్లలకు ఉచిత సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు జమతే ఉల్మా నియోజకవర్గ అధ్యక్షుడు వలిఉల్లా తెలిపారు. సోమవారం సాయంత్రం స్థానిక ఉస్మానియా మసీదులో సమ్మర్ క్యాంపు పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల పిల్లల వరకు వారిలో మంచి అలవాట్లు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు 20 రోజులపాటు స్థానిక ఉస్మానియా మసీదులో సమ్మర్ క్యాంప్ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ తరగతుల్లో ఇస్లామిక్ క్రీడ్, ఫిక్స్ ఆఫ్ తహరహత్ అండ్ నమాజ్, ఇస్లామిక్ హిస్టరీ లోపేట్స్ అండ్ సహబహ్ మరికొన్ని ఇస్లామిక్ కోర్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం ఎనిమిది గంటల నుండి పదిన్నర గంటల వరకు తరగతులు నిర్వహించబడుతుందని పట్టణ పరిసర ప్రాంతాల ముస్లిం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత సమ్మర్ క్యాంపు తరగతులు పూర్తయ్యాక పరీక్షలు నిర్వహించబడుతుందని, అందులో ప్రతిభ కనబరిచిన ముగ్గురికి విలువైన సైకిళ్లు బహుమతి అందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మౌలానా అతిక్కుల్ రెహమాన్, మౌలానా మన్నాన్ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అహ్మద్ చావుస్, కౌన్సిలర్ జానీ, బాబ్ జాని మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్, మార్కస్ పాషా, సయ్యద్, నవాజ్, సుల్తాన్, నిసర్, హాఫిజ్, సికిందర్, కరిమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మయ్య మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

ఎస్సై చౌగోని ప్రవీణ్ కుమార్ తండ్రి మాజీ సైనికుడు లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూల మాలలేసి నివాళులర్పించారు .అనంతరం కుటుంబ సభ్యులను పరా మర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు .ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి కవి సమ్మేళనంలో కవులకు సత్కారం

నవతెలంగాణ-చండూరు

చండూరు సాహితీ మేఖల సభ్యులు, తెలుగు భాషోపాధ్యాయులు మద్దోజు సుధీర్‌బాబు, డాక్టర్ ఇడికుడ సచ్చిదానందలు రాష్ట్రస్థాయి కవి సమ్మేళనంలో పాల్గొని సోమవారం తమ కవితలను వినిపించారు.ఏప్రిల్ 21 ఆదివారం రాత్రి హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన రాష్ట్రస్థాయి కవులసమ్మేళనం తెలంగాణ కవుల సంఘం,కళాసూర్య కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.సంస్థల నిర్వాహకులు సుతారపు వెంకటరమణ, అనుముల ప్రభాకరాచారి సుధీర్ బాబు సచ్చిదానందలను ప్రశంసాపత్రం, జ్ఞాపికలతో బహూకరించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ,ప్రముఖ సాహితీవేత్తలు కొలకలూరి ఇనాక్, సుధామ, విహారి, గిరిజా మనోహర్‌బాబు తదితరులు అతిథులుగా పాల్గొననున్నారు.ఈ సందర్భంగా సుధీర్‌బాబు సచ్చిదానందలను చండూరు సాహితీ మేఖల ప్రధాన నిర్వాహకులు మంచుకొండ చిన్నభిక్షమయ్య, చండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, సన్‌షైన్ పాఠశాల ప్రిన్సిపాల్ కోడి వెంకన్న, పలువురు ప్రముఖులు అభినందించారు.

మేడేను జయప్రదం చేయండి:ఏఐటీయూసీ

నవతెలంగాణ-నల్లగొండటౌన్

138వ మేడేను ఘనంగా నిర్వహించి జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి పిలుపునిచ్చారు. సోమవారము నల్లగొండ లో జరిగిన ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం లో మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు,పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని,కార్మిక చట్టాల పునరుద్ధరణకై దేశంలోని బీజేపీని ప్రభుత్వాన్ని ఓడించాలని కోరారు. దేశాన్ని రాజ్యాంగాన్ని, ప్రజలను రక్షించుకోవాడానికి ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్, ఎడమ సుమతమ్మ, దోటివెంకన్న, కొశాదికారి డి.వెంకన్న,జిల్లా నాయకులు ఎండి. జాని, శంకర్, గుండెరవి,వెంకట్ రాములు,కోట్ల శోభ,వి .లెనిన్,మల్లయ్య,నీల వెంకటయ్య అమీర్ తదితరులు పాల్గొన్నారు.

చందుపట్లలో స్కూల్ డే వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని చందుపట్ల జీపీఎస్ పాఠశాలలో సోమవారం స్కూల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైర్మెన్ సామ వరలక్ష్మి, కార్యదర్శి సూర్య ప్రకాష్‌రెడ్డి, బిల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడారుఅనిత, ఉపాధ్యాయులు కవిత పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)ను గెలిపిస్తే ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేస్తాం

- సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్

నవతెలంగాణ-చండూరు

సీపీఐ(ఎం)ను గెలిపిస్తే ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేస్తామని ఆ పార్టీభువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్ అన్నారు.సోమవారం గట్టుపల్ మండలకేంద్రంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం పరిరక్షించబడాలంటే బిజెపి కూటమిని ఓడించాలన్నారు.ఈఎన్నికలలో సీపీఐ(ఎం)ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.పదేండ్ల బీజేపీ పాలనలో కార్పొరేట్, మతోన్మాద విధానాలు బలపడ్డాయన్నారు. వీటికి వ్యతిరేకంగా నికరంగా పోరాడింది కమ్యూనిస్టులేనన్నారు.నరేంద్రమోడీ గుజరాత్ మోడల్ అని చెబుతూ గుజరాత్‌లో కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం 15 శాతానికి పైగా పేదరికం పెరిగిందని తెలిపారు. ఈ మునుగోడు ప్రాంతంలో ఇల్లు లేని నిరుపేదల కోసం ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, సాగునీరు, తాగునీరు కోసం అనేక ఉద్యమాలు చేపట్టిన చరిత్ర తమ పార్టీకి ఉందన్నారు. పార్లమెంట్‌లో వామపక్షాల బలం లేకపోవడం వలన ప్రజా సమస్యలు పక్కకు పోయి,



కార్పొరేట్లకు ఉపయోగపడే విధానాలు ముందుకొస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి,డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అయితగోని విజయ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి, తుమ్మల పద్మ, మన్నె భిక్షం, పి.శ్రీను, వల్లూరి శ్రీశైలం, బండారి కృష్ణయ్య బండానరేందర్, గిరి,భిక్షం, కానుగుల నర్సింహ, పోలే సత్యనారాయణ, జెర్రిపోతుల ధనంజయ గౌడ్, కర్నాటిసుధాకర్, ఖమ్మం రాములు, పెద్దగాని నర్సింహ, తుకారం, ఎండి రబ్బాని, విశ్వనాథం, చెన్నయ్య, కర్నాటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- నర్సింగ్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-వేములపల్లి

కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగ్ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలకేంద్రంలో స్థానిక నాయకులు ఆయన్ను సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడుగా పనిచేసి లక్ష మెజార్టీతో గెలిపించాలన్నారు. దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలికాంతారెడ్డి ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పుట్టల వెంకన్న,ఎస్సీ సెల్ జిల్లా



వైస్‌చైర్మెన్ పుట్టల శ్రీనివాస్,పుట్టల పెద్ద వెంకన్న, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు తంగిళ్ళ సత్తిరెడ్డి,బొంగర్ల వినోద్,పుట్టల జానయ్య, పగడాల వెంకన్న ,సుందర్ తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

- డీసీఎస్ఓ వీ.వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఐకేపీ,పీఏసీఎస్ కొనుగోలుకేంద్రాల్లో రైతులు తీసుకువచ్చిన అకాల వర్షం కారణంగా తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని డీసీఎస్ఓ వి.వెంకటేశ్వర్లు, డీఎం నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని అమ్మనబోలు, పల్లెపహాడ్, నెమ్మాని గ్రామాల్లో గల పిఎసిఎస్, ఐకెపి, కేంద్రాలను డీసీఎస్ఓ వి.వెంకటేశ్వర్లు, డీఎం నాగేశ్వరావు, డీసీఓ కిరణ్‌కుమార్‌లతో పాటు నార్కట్‌పల్లి తహసీల్దార్ ఎల్.వెంకటేశ్వరరావు, జిల్లా అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా డీసీఎస్ఓ మాట్లాడుతూ రాత్రి కురిసిన అకాల వర్షానికి అమ్మనబోలు గ్రామంలో గల పీఏసీఎస్ సెంటర్‌లో కొంతమేరకు వరి ధాన్యం తడవడం జరిగిందని కలెక్టర్,అడిషనల్ కలెక్టర్ సూచనల మేరకు కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా రైతులు తడిసిపోయినట్టు ధాన్యాన్ని ఎండబెట్టుకోవాల్సిందిగా సూచనలు చేశారు.ఈ సెంటర్ నందు రైతులు రోజుకు నాలుగు లారీలు పెట్టాల్సిలందిగా డీసీఎస్ఓ కోరగా అందుకు ప్రతిరోజు నాలుగు లారీలను ఈ సెంటర్ నందు ఉంచే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు, జిల్లాలో 370 సెంటర్ల ద్వారా 28276 మంది రైతుల నుంచి ఇప్పటివరకు 2.00 మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేశామన్నారు.182.77 లక్షల రూపాయలను నేరుగా రైతుల అకౌంట్‌లో జమ చేసినట్లు చెప్పారు, తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ జిల్లా వరి ధాన్యం కొనుగోలు, రైతులకు డబ్బులు జమ చేసే విషయంలో ముందంజలో ఉందని పేర్కొన్నారు. మిగిలి ఉన్నటువంటి రైతుల వద్ద వరి ధాన్యమున త్వరితగతిన వారం రోజుల్లో కంప్లీట్ చేయాలని ఆదేశించారు..రైతులు సెంటర్ వద్దకు రాగానే వారి యొక్క పేరు నమోదు చేసుకొని సీనియార్టీ ప్రకారంగా వడ్లు కొనుగోలు చేయాలని, టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లాలో 370 వరి ధాన్యం కొనుగోలు సెంటర్లకు గాను 6000 టార్పాలిన్స్ అందుబాటులో ఉంచినట్లు రైతులు వాటిని వినియోగించుకోవాల్సిందిగా సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎడవల్లి గిరి ప్రసాద్, ఏఈ ఓలు చర్లపల్లి శిరీష, ఝాన్సీ పాల్గొన్నారు.

ప్రజాసేవకుడు జహంగీర్‌ను గెలిపించండి

నవతెలంగాణ-కట్టంగూర్

ప్రజా సేవకుడు,సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని పరడ గ్రామంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగాఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ గంజి మురళీధర్ ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేసి ఓటు వేయాలని అభ్యర్థించారు.భువనగిరి పార్లమెంట్‌నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న పార్టీ అభ్యర్థి 30 ఏండ్లుగా నిస్వార్థంగా ప్రజాసేవకు అంకితమై పనిచేస్తున్నారన్నారు.బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఏనాడు ప్రజల కష్టసుఖాల కోసం సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయలేదన్నారు.కేవలం డబ్బులు ఖర్చు పెట్టి ఎన్నికల్లో గెలిచి పదవిని అడ్డం పెట్టుకొని వ్యాపారాలు చేసుకునే దోపిడీ పార్టీల అభ్యర్థులను



ఓడించాలని ప్రజలను కోరారు. నియోజకవర్గంలో పరిశ్రమలు లేకపోవడంతో యువతకు ఉపాధి అవకాశాలు లేవన్నారు. పరడ నుండి నార్కట్‌పల్లి వయా లింగోటం మీదుగా తారు రోడ్డు నిర్మాణం చేయాలని, పరడ నుండి కల్మేర వరకు గుంతల మయంగా మారిన రోడ్డును మరమ్మత్తులు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, కట్టంగూర్ జోన్ కన్వీనర్ కట్ట బక్కయ్య, మండల కమిటీ సభ్యులు జాల రమేష్, కొండూరు సత్తయ్య, శాఖ సభ్యులు చెడిపెల్లి అయ్యన్న, కాసర్ల బిక్షం రెడ్డి, కస్పరాజు పిచ్చయ్య, మాంద్ర లింగయ్య, రాములు కోనేటి తమ్మయ్య, యాదయ్య పాల్గొన్నారు.

రైతులకు పరిహారం చెల్లించాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

అకాలవర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం వీచిన ఈదురుగాలులకు, వర్షానికి నల్గొండ మండలపరిధిలోని కొత్తపల్లి గ్రామ పరిధిలో కౌలు రైతు శ్రవణ్‌గౌడ్‌కి చెందిన మునగ తోట పూర్తిగా నేలమట్టమైంది. నష్టపోయిన రైతు శ్రవణ్‌ని సోమవారం బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి పరామర్శించి మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలో జరిగిన పంటలని నష్టపరిహారం అంచనా వేసి వెంటనే వారికి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.నల్గొండలో దాదాపు రైతులు నిమ్మ,బత్తాయి,మామిడి రైతులు ఎక్కువగా ఉన్నారని, ఇప్పటివరకు రైతులను మంత్రి వెంకట్‌రెడ్డి కనీసం స్పందించకపోవడం బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో కల్వకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రొమ్ముల నాగయ్య,కల్వకుంట్ల శ్రీకాంత్‌రెడ్డి, లతీఫ్,ముక్కాముల వెంకన్న, పోలోజు వెంకటా చారి,అల్లుబెల్లి సైదిరెడ్డి, యరమాద శంకర్‌రెడ్డి,కట్టా శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
మంగళవారం | ఏప్రిల్ 23, 2024 | www.navatelangana.com

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చివ్వెంల

మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ ధరావత్ కుమారి బాబునాయక్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామాలలో నీటి సమస్యలు రాకుండా, ప్రజలకు అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ శాఖలపై సమీక్ష నిర్వహించారు.లోక్‌సభ ఎన్నికల కోడ్ అమలులో ఉనందున ఏ విధమైన తీర్మానాలు చేయలేదన్నారు.ఈ సమావేశంలో ఎంపీడీఓ సీహెచ్.సంతోష్ కుమార్, తహసీల్దార్ కృష్ణయ్య,ఎంపీటీసీ ధరావత్ బుచ్చమ్మ, మిర్యాల పార్వతమ్మ, గుగులోతు మంత్రి, ధరావత్ సుశీల, మండల స్థాయి అధికారులు,గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

నవతెలంగాణ-తుంగతుర్తి

అంగన్వాడీల ద్వారా చిన్న పిల్లలకు చదువుతోపాటు ఆటపాటలు నేర్పడం జరుగుతుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రమీల అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెంపటి,అన్నారం గ్రామాల అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.పిల్లల జీవితంలో మొదటి ఆరు సంవత్సరాలు చాలా కీలక దశ అని, ఈ దశలో పిల్లలకు అందించే ప్రేరణ అనుభవాలు వారి భవిష్యత్‌కు, సంపూర్ణ అభివృద్ధికి వ్యక్తిత్వ వికాసానికి పునాది వేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, మాధవి, వసంత, స్వరూపరాణి, ఉమామహేశ్వరి, ఆయాలు సుకన్య, రేణుక, సుజాత, రజిత, చిన్నారుల తల్లిదండ్రులు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



అధికారులు సెక్టార్ పరిధిలోనే ఉండాలి

- కలెక్టర్ వెంకట్రావు

నవతెలంగాణ-కోదాడరూరల్

అధికారులు వారికి కేటాయించిన సెక్టార్ పరిధిలోనే ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. సోమవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా సెక్టోరల్ అధికారులు పోలీసు సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఎస్పీ రాహుల్‌హెగ్డేతో కలిసి పాల్గొని మాట్లాడారు. సెక్టోరల్ అధికారులు పోలింగ్ జరిగే ముందు రోజున వారికి కేటాయించిన రూట్ ప్రకారం సెక్టార్ పరిధిలోనె ఉండాలని పేర్కొన్నారు.ఎన్నికలలో సెక్టోరల్ అధికార పాత్ర కీలకమని, సెక్యులర్ అధికారులు అన్ని అంశాలలో పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.పీఓ, ఏపీఓల విధుల పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలను వారు పరిశీలించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపులు, టాయిలెట్స్, ఫ్యాన్స్, మొదలగు సదుపాయాలు ఉండేటట్లుగా చూడాలన్నారు. సెక్టోరల్ అధికారులు విడుదల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల నియమాలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ముగ్గురు విలేజ్ పోలీసు వాలంటీర్స్ ను ఈసీఐ సింబల్‌తో జాకెట్స్ వేసుకొని ఉంటారని ఎన్నికలలో పాల్గొనే ఓటర్లకు అన్ని సౌకర్యాలను అందజేస్తారని కలెక్టర్ తెలిపారు. చెక్ పోస్ట్ ల వద్ద వాహనాల నెంబర్లను రిజిస్టర్‌లో రాయాలని సూచించారు.ఎస్పీ రాహుల్‌హెగ్డే మాట్లాడుతూ పోలింగ్ రోజున విధులలో ఉన్న సిబ్బంది పోలింగ్ పూర్తయ్యేంత వరకు ఉండి వెళ్లాలన్నారు.పోలింగ్ ముందురోజున పోలీస్ సిబ్బంది వారికి



సూర్యాపేటలో...

కేటాయించిన రూట్లోనే రెస్టురూములు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పి సూచించారు. ఈవీఎంల రీప్లేస్మెంట్ టీమ్స్ జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్స్ పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఎస్‌టీ టీమ్స్ జాగ్రత్తగా ఉండాలన్నారు.అబ్జర్వర్స్ ఆకస్మికంగా పరిశీలనకు వస్తారని, ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి పరిధిలో అందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్య నారాయణ, జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మానాయక్, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, ఎస్ఎంఎల్‌టీ రమేశ్, సెక్టోరల్ అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు దిగుమతి వేగంగా జరగాలి

కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట కలెక్టరేట్: ధాన్యం కొనుగోలు, రవాణా, దిగుమతి వేగంగా జరగాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. సోమవారం వెబెక్స్ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మండల స్పెషలాఫీసర్లు, తహసీల్దార్లు,ఎంపీడీవోలు ,పౌరసరఫరాల అధికారులతో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సిహెచ్ ప్రియాంక, ఆదనపు కలెక్టర్ రెవెన్యూ బీఎస్ లతతో కలిసి మాట్లాడారు.మండల ప్రత్యేక అధికారులు సమన్వయంతో పని చేయాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఫొటోలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వొద్దన్నారు.కొనుగోలు కేంద్రాలకు దగ్గరలో ఉండి కొనుగోలు రవాణా త్వరగా అయ్యేలా చూడాలని తెలిపారు .సివిల్ సప్లై అధికారులు మిల్లుల వద్ద వచ్చిన ధాన్యాన్ని లారీల నుండి వేగంగా దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు రవాణా అధికారులు లారీలను అవసరమైన చోటుకు వెంటనే చేర్చాలని వాటిని ధాన్యం కొనుగోలు వద్ద ధాన్యాన్ని మిల్లులకు రవాణా వెంటనే జరిగేలా మండల స్పెషల్ ఆఫీసర్లు ఎంపీడీవోలు చూడాలని పేర్కొన్నారు.కోదాడ,హుజూర్‌నగర్ మిల్లుల వద్ద ధాన్యం లారీల నుండి దిగుమతి అయ్యేలా ఆర్డీవోలు ప్రత్యేక కమిటీలు పెట్టి పర్యవేక్షించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాలను ఈనెల చివరి 30వ తేదీ గల పూర్తిగా రవాణా అయ్యే విధంగా చూడాలని తెలిపారు .దిగుమతులు వద్ద లేబర్‌ను ఎక్కువగా పెట్టుకునే విధంగా సివిల్ సప్లై అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.నాగారం, తుంగతుర్తి ధాన్యం కొనుగోలుకేంద్రాలు సరిగా పర్యవేక్షించడం లేదని తన దృష్టికి వచ్చిందన్నారు.త్వరగా ధాన్యం కొనుగోలు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని వసతులు ఏర్పాటు చేయాలన్నారు. త్వరగా ధాన్యం మిల్లులకు రవాణా అయ్యేలా, మిల్లుల వద్ద దిగుమతి త్వరగా చేసి ఇతర రాష్ట్రాల నుండి కేటాయించిన లారీలను వెంటనే పంపాలని ఆదేశించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతుల నిరసన

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని రామన్నగూడెం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద 15 రోజుల నుండి ధాన్యం కొనుగోలు చేయకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కేంద్రం వద్ద కొనుగోలు నిర్వాహకులు కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, ధాన్యం బస్తా లారీలు వచ్చినా కూడా నిర్వాహకులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. మన వైపు తమ ధాన్యానికి అధికంగా 41 కేజీల బదులుగా 200 గ్రాములు ధాన్యం అధికంగా ధాన్యం తూకం వేస్తున్నారని తెలియజేశారు. రైతులను ఇబ్బందుల గురిచే చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకపక్క వర్షం పడి దాన్ని ఎక్కడ తడుస్తుందోనని ఆందోళన చెందుతుంటే అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని, అధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రమే ఉందన్నారు. వెంటనే సంబంధిత అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు జరిగేలా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలును సందర్శించిన తహసీల్దార్ శ్రీనివాసులు,ఏపీఎం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. రామన్నగూడెం వద్ద నిరసన తెలియజేసిన విషయం తెలుసుకుని తహసీల్దార్ ఏబీఎంలో సంఘటనా స్థలం చేరుకుని నిర్వాహకులు, రైతులతో మాట్లాడారు. తేమశాతం సక్రమంగా ఉన్నప్పుడు కాంటాలు వేయడం ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. బస్తాలు లారీలు కూడా ఉన్నాయని, అధికంగా ధాన్యం తూకం వేస్తే వేసే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఏటీఎం రికార్డులను పరిశీలించారు.ఎటువంటి ఇబ్బంది కలిగిన తనకు ఫోన్ చేయాలని అధికారులు రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ శోభారాణి నిర్వాహకురాలు సరిత, మమత, రైతులు పాల్గొన్నారు.



మిల్లుల బియ్యం చెల్లింపులపై నిఘ ఉంచాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

అధికారులు ఎప్పటికప్పుడు మిల్లుల సీఎంఆర్ బియ్యం చెల్లింపులపై నిఘా ఉంచాలని కలెక్టర్ వెంకట్రావు అధికారులను ఆదేశించారు.సోమవారం డివిజన్ పరిధిలోనీ తమ్మర గ్రామ శివారులో ఉన్న శ్రీ ధనలక్ష్మి ఫార్ బాయిల్ రైస్ మిల్లును కలెక్టర్ ఎస్ వెంకట్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు.ప్రభుత్వం నుండి పొందిన ధాన్యం మిల్లు చెల్లించిన సీఎంఆర్ బియ్యాన్ని దర్యాప్తు చేశారు. రైస్ మిల్లర్లు పెండింగ్ లేకుండా సీఎంఆర్ బియ్యం ను చెల్లించాలని ఆదేశించారు.సీఎంఆర్ బియ్యం బకాయిలు ఉన్న మిల్లులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అధికారులు ఎప్పటికప్పుడు మిల్లుల బియ్యం చెల్లింపులపై నిఘా ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సీహెచ్.సూర్యనారాయణ, రైస్ మిల్లర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లోకి ప్రవాహంలా చేరికలు

నవతెలంగాణ-తుంగతుర్తి

నియోజకవర్గంలో కాంగ్రెస్‌లో రోజురోజుకు భారీ చేరికలు కొనసాగుతున్నాయని,బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.సోమవారం మండలపరిధిలోని గానుగుబండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,తాజా మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నల్లు రామచంద్రారెడ్డితో పాటు కార్యకర్తలు డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే,జిల్లా అధ్యక్షులు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో కొత్త పాత అనే బేధాలు లేకుండా, వర్గాలు లేకుండా ఐక్యమత్యంగా పార్టీ బలోపేతం కోసం పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, రేట్నేని శ్రీనివాస్, రుద్ర రామచంద్రు, కొండరాజు, పులి సత్తమ్మ, గుడ్ల వెంకన్న, మోడెం వెంకన్న పాల్గొన్నారు.



జహంగీర్ ఎన్నికల ర్యాలీని విజయవంతం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-మద్దిరాల

నేడు మండలంలో జరగనున్న సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ ఎన్నికల ర్యాలినీ. జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా జహంగీర్ బరిలో నిలిచారన్నారు. సీపీఐ(ఎం)అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ మండలంలోని మద్దిరాల,జి కొత్త పెళ్లి, పోలుమల్ల ,గోరంట్ల గ్రామాలలో మంగళవారం ప్రచారం నిర్వహిస్తామన్నారు.ఎ. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీశ్రేణులు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.పేద ప్రజల కోసం,కార్మిక,కర్షక, మహిళ,యువజన,విద్యార్థి హక్కుల కోసం పోరాటాలు నిర్వహించే జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోటగోపి, సీఐటీయూ రాష్ట్ర నాయకులు యాటల సోమన్న,బలుగూరి మధు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జె.నర్సింహారావు, మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా లింగమంతులస్వామి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామంలో గంగా పార్వతీ సమేత లింగమంతుల స్వామి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం సోమవారం వేద పండితుల మంత్రోచరణ మధ్య, అశేష భక్త జనవాహిని సమక్షంలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు.మూడు రోజుల నుండి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను దేవాలయ కమిటీ సభ్యులు నిర్వహించారు.పదివేల మందికి గంగవరపు లక్ష్మణరావు సతీమణి సుజాత దంపతులు ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లెలరాణి బ్రహ్మయ్య,జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి శేషు, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మాజీ సర్పంచ్ సాధినేని లీలాఅప్పారావు, కనగాల నాగేశ్వరరావు రమాదేవి , దేవాలయ కమిటీ చైర్మన్ అమరబోయిన వెంకటేశ్వర్లు, యాదవుల కులపెద్ద చిర్రాసైదులు, కమిటీ సభ్యులు చెర్ల నర్సింహారావు, మెండే సత్యనారాయణ, మెండే శ్రీను, నారసాని వీరయ్య నారసాని గురుప్రసాద్, అమరబోయిన రాముడు, భక్తులు పాల్గొన్నారు.

లెనిన్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-నూతనకల్

మార్క్సిస్ట్ మహోపాధ్యాయులు లెనిన్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య కోరారు.సోమవారం మండల కేంద్రం లోని గుణగంటి సత్య నారాయణ విజ్ఞానకేంద్రంలో లెనిన్ 154 వ జయంతి,సీపీఐ(ఎంఎల్) 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అరుణ పతాకాన్ని ఎగురవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ మండల నాయకులు దగ్గులమల్లయ్య, మందడి భూపాల్ రెడ్డి,నూకలఅంజయ్య,అఖిల భారత రైతు కూలీ సంఘం మండలకార్యదర్శి ముప్పాని సుదర్శన్‌రెడ్డి, డివిజన్ ప్రధానకార్యదర్శి పిడమర్తి భరత్,పీవైఎల్ నాయకులు ఉప్పుల మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.



నేడు జహంగీర్ పర్యటనను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-నాగారం

ఈనెల 23న తుంగతుర్తి నియోజకవర్గంలోని తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్ మండలాల్లోజరిగే సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ ఎన్నికల ప్రచార క్యాంపెయిన్‌ను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.సోమవారం నాగారం మండల కేంద్రంలో జరిగిననాగారం, అర్వపల్లి, తిరుమలగిరిమండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.జహంగీర్ గత 35 సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల



నాగారంలో..



చివ్వెంలలో..

పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ తాగు, సాగునీరు మూసి నదిని ప్రక్షాళన చేయాలని అనేక ఉద్యమాలు పాదయాత్రలు నిర్వహించారన్నారు.ప్రజా పోరాటాలే తన దినచర్యగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న వ్యక్తి అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లిసైదులు,డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులుకోట రమేశ్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు,సీపీఐ(ఎం) అర్వపల్లి మండలకార్యదర్శి వజ్జె శ్రీనివాస్, నాగారం మండల కార్యదర్శి కడెంకుమార్,నాయకులు శిగ వెంకన్న,దేవరకొండ యాదగిరి, గుడిపూరి వెంకటేశ్వర్లు, కె.భిక్షం, స్వరూప, పద్మ పాల్గొన్నారు.

తిరుమలగిరి : సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ పర్యటనను జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లిసైదులు కోరారు.సోమవారం పట్టణకేంద్రంలోని మాలిపురంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల23న తుంగతుర్తి నియోజకవర్గంలోని తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్ మండలాల్లో జరిగే సీపీఐఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ ఎన్నికల ప్రచార క్యాంపెయిన్‌ను జయప్రదం చేయాలని జహంగీర్ 35 ఏండ్లుగా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూత్రాగునీరు, సాగునీరు, మూసీ నదిని ప్రక్షాళన చేయాలని అనేక ఉద్యమాలు పాదయాత్రలు నిర్వహించిన ప్రజానాయకుడు అన్నారు.. నీతి, నిజాయతీతో కూడిన రాజకీయాలు చేస్తూ ప్రజా పోరాటాలే తన దినచర్యగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న వ్యక్తి అన్నారు. భువనగిరి గడ్డ కమ్యూనిస్టుల అడ్డా అని, కమ్యూనిస్టులు నడయాడిన ఈ గడ్డలో వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజా నాయకునిగా ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి అన్నారు.పార్టీ పోరాటాల ఫలితంగా పేదలకు భూములు,ఇళ్ల స్థలాలు సాధించి పెట్టారన్నారు. మోడీ ప్రభుత్వం దేశంలో దేశ సంపదను ఉన్నత వర్గాలకు దోచిపెడుతూ అంబానీ,ఆధానిలకు ప్రభుత్వరంగ సంస్థల్ని అమ్ముతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, గ్రామ కార్యదర్శిమూల సత్తయ్య, నాయకులు మల్లయ్య, వెంకన్న, రాములమ్మ వెంకటమ్మ, ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధే ముఖ్యం

- బీఆర్ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్

నవతెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి

ప్రజా సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమని, మోసపూరిత వాగ్దానాలు, స్వార్థ రాజకీయాలు కాదని బీఆర్ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్, బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. సోమవారం. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొని మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి భారీ మెజారిటీతో గెలిపియాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి మాట్లాడుతూ తనకు ఓటు వేసి గెలిపిస్తే పార్లమెంటులో తెలంగాణ వాణి వినిపించి,ప్రజా సమస్యలపై పోరాడుతా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యేల్గూరి వల్లపరెడ్డి,కిషన్ నాయక్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు

- డబ్బుల చెల్లింపుల్లో అలసత్యం వద్దు
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-చివ్వెంల

కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం సత్వరమే ట్యాగింగ్ మిల్లులకు పంపాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సూచించారు. సోమవారం మండలంలోని వల్లభాపురంలోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రైతు చిడిమట్ల వెంకన్న తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి రైతుతో మాట్లాడారు.కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా జరగాలని, అలాగే కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యం తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు.జిల్లాలో ఇప్పటివరకు 89,598.280 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, అలాగే చెల్లింపులు దాదాపు రూ.60 కోట్లకు పైగా చేశామని తెలిపారు.జిల్లాలో అకాల వర్షాలు పడుచున్నందున టార్పాలిన్లు అన్ని కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని, మండల, ప్రత్యేక అధికారులు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే లారీల ద్వారా దిగుమతి చేసుకోవాలని సూచించారు. కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను వెంటనే టాబ్ ఎంట్రీ చేయాలని రైతులకు చెల్లింపుల్లో అలస్యం చేయొద్దని సూచించారు.అన్ని కేంద్రాల్లో ధాన్యం శుద్ధి యంత్రాలు, తేమశాతం, కాంటాలు, గొనె సంచులు, టార్పాలిన్లు తప్పక ఉండాలని ఆదేశించారు. తదుపరి కోదాడలో తమ్మరబండపాలెంలోని శ్రీ ధనలక్ష్మి పార్ బాయిల్డ్ రైస్‌మిల్‌ను తనిఖీ చేసి పెండింగ్ సీఎంఆర్ సత్వరమే ఎఫ్‌సీఐకి అందించాలన్నారు.మిల్లులో గల స్టాక్‌ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, డీఎస్ఓ మోహన్‌బాబు, తహసీల్దార్లు కృష్ణయ్య, సాయిగౌడ్, మిల్లు యజమాని ఎస్.నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.



'కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దు'

నవతెలంగాణ-మునగాల

కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలను ప్రజలు నమ్మవద్దని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్ల య్య యాదవ్ అన్నారు.సోమవారం మునగాలలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నట్టేటా ముంచిందని విమర్శించారు.తెలంగాణను సాధించుకొని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు.ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడో మర్చిపోయిందని విమర్శించారు.పార్టీ చేరికల మీద ఉన్న దృష్టి ప్రజల సమస్యల పరిష్కారంపై లేదని ఆరోపించారు.జనవరి 9 పోయి 4 నెలలు అయింది.ఇచ్చిన హా మీలు ఏమైయ్యాయని ప్రశ్నించారు.ఈ నెల 24 న సూర్యాపేటలో జరిగే కేసీఆర్ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్‌కుమార్, పార్టీ మండలఅధ్యక్షులు తొగరు రమేశ్, సొసైటీ చైర్మెన్లు కందిబండ సత్యనా రాయణ,తొగరు సీతారాములు,వల్లపురెడ్డి రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఉపేందర్, మండల ప్రధానకార్యదర్శి ఎలక వెంకటీరెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండల కేంద్రంలో ఏప్రిల్ 22నసీపీఐఎంఎల్ ఆవిర్భావ దినోత్సవం, లెనిన్ 154 వ జయంతి సందర్భంగా సోమవారం అమరవీరుల స్తూపాల మీద జెండాలు ఎగురవేశారు.లెనిన్ పోరాటాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దేగల వెంకటకృష్ణ, పోరెండ్ల దశరథ,ఏఐకేఎంఎస్ నాయకులు గుణగంటి శ్రీను,ఐఎఫ్‌టీయూ నాయకులు పగిడి ఎల్లయ్య, బోగిని నాగయ్య, మల్సూరు ఎస్‌కే మైబెల్లి,చల్ల రవీందర్, చిత్తలూరి కృష్ణ,తుమ్మల పెన్‌పహాడ్‌లో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్గొండ నాగయ్య, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సక్క, పీవైఎల్ మండల నాయకులు పోతురాజు ప్రతాప్,బాధ రాములు, పిడమర్తి ఎల్లయ్య, వరికుప్పల రాములు, పాతసూర్యాపేటలో సామ నర్సిరెడ్డి తండు వెంకటయ్య,పన్నీరు కృష్ణయ్య, మల్లయ్య, తాడికొండ మల్లారెడ్డి పాల్గొన్నారు.

పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా ఉంటుంది

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

జిల్లా పోలీసు కార్యాలయంలో ఏహెచ్‌టీయూ విభాగంలో విధులు నిర్వర్తిస్తూ గుండెపోటుతో మరణించిన పీసీ నజీర్ సతీమణి సయ్యద్ సనా సమీరన్‌కి భద్రతా పార్ట్ ఫైనల్ కింద సోమవారం రూ.8,00,000 చెక్కును ఎస్పీ చందనాదీప్తి అందజేసి కుటుం బసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందన్నారు.ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ధి సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామన్నారు. చనిపోయిన పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ సబిత,జూనియర్ అసిస్టెంట్ ప్రమోద, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పార్లమెంట్ సన్నాహక సమావేశానికి తరలిన నాయకులు

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

హాలియాలో జరిగే కాంగ్రెస్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి నల్గొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి మండల కేంద్రంతో పాటు యల్లాపురం, బోయగూడం, కొంపల్లి, రాజవరం రంగూండ్ల, నేతాపురం గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి దిలీప్ రెడ్డి, గడ్డం సాగర్‌రెడ్డి, నాయకులు బాస్కర్ రెడ్డి, బద్దెల వెంకన్న, పిట్టల కృష్ణ, లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, లింగయ్య సైదులు, ప్రశాంత్, నాగరాజు, తదితరులు వెళ్ళారు.

ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం షరాజీపేట గ్రామనికి చెందిన ఉప్పు నర్సింహులు, ఇటీవల మరణించిన సందర్భంగా భార్య ఉప్పు భాగ్యకి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చెక్కు సంబంధిత పత్రాలను సోమవారం వారి నివాసం వద్ద భువనగిరి బ్రాంచ్ అసిస్టంట్ మేనేజర్ నాగేశ్వర్ రావు, డెవలప్మెంట్ ఆఫీసర్ ఎం శ్రీనివాస్, ఏజెంట్ ఎలగంధుల యాకూబ్ స్వామి అందచేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ బత్తుల నరేందర్ రెడ్డి, స్థానిక నాయకులు బండ పర్వతాలు, రచ్చ రామనర్సయ్య, ఉప్పు నరేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భువనగిరి కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. మాజీ మంత్రివర్యులు పొన్నాల లక్ష్మయ్య, ఎలిమినేటి ఉమామాధవ రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిలతో కలిసి క్యామ మల్లేష్ తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

- **అదనపు కలెక్టర్ పి బెన్ షాలోమ్**

నవతెలంగాణ-భువనగిరి



ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్ అధికారులను, మిల్లర్లను ఆదేశించారు. సోమవారం తన ఛాంబర్లో ఆయన అధికారులు, మిల్లర్లతో సమావేశమై రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోళ్లు వేగంగా చేపట్టాలని, హమాలీలను పెంచుకోవాలని, రవాణా సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు. వర్షాల వలన ధాన్యం తడిసిపోకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేరకు టార్పాలిన్స్ సరఫరా చేయాలని, ట్యాబ్ ఎంట్రీలు త్వరగా చేసి రైతులకు సకాలంలో వారి ఖాతాలలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని తెలిపారు. మిల్లులలో హమాలీలను ఎక్కువ సంఖ్యలో నియమించుకొని ధాన్యాన్ని వెంట వెంటనే అన్‌లోడ్ చేయించాలని, ట్రక్ షీట్లను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని మిల్లర్లను ఆదేశించారు. ఇప్పటి వరకు 3,801 మంది రైతుల నుండి 49,543 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తినట్లయితే జిల్లా పౌర సరఫరాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 7995120554కు ఫిర్యాదులు చేయవచ్చునని ఆయన రైతులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ.కృష్ణ, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపీకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు, జిల్లా మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు మార్త వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కోట మల్లారెడ్డి, పాల్గొన్నారు.



ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణాన్ని రక్షించుకుందాం

- **యాక్షన్ ఎయిడ్ లీడ్ డాక్టర్ ఇర్ఫాన్**

నవతెలంగాణ-భువనగిరిటౌన్

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షించుకోవాలని యాక్షన్ ఎయిడ్ లీడ్ డాక్టర్. ఇర్ఫాన్ అన్నారు. సోమవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని స్టాన్ఫోర్డ్ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం పురస్కరించుకుని అవగాహనా సదస్సు నిర్వహించామని తెలిపారు. ఈహ్యూమన్ రైట్స్ డిపెండర్ సురుపంగా శివలింగం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించపోతే భూమికి, భూమి మీద ఉన్న జీవరాశులన్నింటికి పొంచి ఉన్న పెను ప్రమాదాన్ని నివారించలేమని అన్నారు. వాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయని అన్నారు. మానవాళికి అనేక జబ్బులు వ్యాప్తి చెందుతున్నాయని తెలిపారు. మంచినీటి కొరత ఏర్పడిందని వారు అన్నారు ఈ సంఘటన మనదేశంలో బెంగుళూరు సిటీకి ఈ పరిస్థితి ఏర్పడిన ఫలితంగా బెంగుళూరు వదిలి వెళ్తున్న పరిస్థితి చూస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా పెట్టుకొని చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాక్షన్‌ఎయిడ్ ప్రతినిధులు శోభారాణి, ప్రేమలత, స్వప్న, చంద్రకళ, కవిత కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.



ఎన్‌సీసీలో గురుకుల విద్యార్థినుల ప్రతిభ

నవతెలంగాణ-బీబీనగర్

ఎన్‌సీసీ సీ-సర్టిఫికెట్స్ ఫలితాలలో 90శాతం ఉత్తీర్ణతతో విజయ దుందుభి మోగించిన సాంఘిక సంక్షేమ గురుకుల సాయుధ శిక్షణ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులని కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగ శర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సీసీ శిక్షణ అనేది క్యాడెట్లలో దేశభక్తి, శ్రద్ధ, ఆత్మస్థైర్యం, నాయకత్వ లక్షణాలు, పెంచుతుంది అని అంతేకాకుండా మూడు సంవత్సరాల ఎన్‌సీసీ ట్రైనింగ్ పూర్తి చేసి 'సి' సర్టిఫికెట్ కలిగిన క్యాడేట్లకు ఉన్నత విద్యలోనే కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా ఉద్యోగాల ఎంపికలో మూడు శాతం రిజర్వేషన్ కూడా ఉంటుందని అన్నారు. ఎన్‌సిసి సర్టిఫికెట్‌లో ఏ లేదా బి గ్రేడ్ కలిగి ఉన్న క్యాడెట్లు త్రివిధదళాలల్లో ఆఫీసర్ స్థాయి ఎంపిక సమయంలో ఎటువంటి ప్రవేశ పరీక్ష లేకుండా ఎస్ఎస్బికి నేరుగా ఎంపిక అవుతారని అంతేకాకుండా ప్రభుత్వ ప్రైవేటు ఎయిర్లైన్స్‌లలో సీ గ్రూప్ లెవెల్ డ్యూటీస్ ఆఫ్ సెక్యూరిటీ ఎగ్జిక్యూటివ్‌గా ఎంచుకోబడతారని తెలిపారు. విద్యార్థుల విషయంలో భాగస్వాములైన ఎన్‌సిసి ఏ ఎన్ఓ డాక్టర్ రూప మిలిటరీ డైరెక్టర్ రాఖీ చౌహాన్ ను ఎన్‌సిసి క్యాడిడేట్స్‌ని కళాశాల సిబ్బందిని ఆయన అభినందించారు.

పిడుగుపాటుకు గేదె మృతి

నవతెలంగాణ-అడ్డగూడూరు



మండల పరిధిలో ఆదివారం రాత్రి ఉ ం ు వ ు ు ల ు మెరుపులతో కూడిన వర్షానికి పిడుగు పడి కంచనపల్లి గ్రామానికి చెందిన రైతు భాష బోయిన లింగయ్యకు చెందిన గేదె మృతి చెందింది. తమకు జీవనాధారంగా ఉన్న గేదె మృతి చెందడంతో రూ.70,000 వేల రూపాయల నష్టం జరిగిందని బాధిత రైతు లింగయ్య తెలిపాడు. రైతు భాష బోయిన లింగయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

ఉపాధిహామీ చట్టంపై సమీక్ష

నవతెలంగాణ-భువనగిరి

ప్రతి నెల నాల్గవ శనివారము పని వారితో రోజ్ గార్ దివస్ సమావేశము ఏర్పాటు, వేసవి ద్రుష్ట్యా మౌలిక వసతులు ఏర్పాటు మొదలగు అంశములపై జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి యం.ఎ.క్రిష్ణన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో ఎక్కువ మంది ఉపాధి హామీ పనికి వచ్చే విధముగా, సగటు వేతనము రూ. 300 రూపాయలు వచ్చే విధముగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో అడిషనల్ డి.ఆర్.డి.ఒ సురేష్ గారు, డిఎల్‌పిఒ శ్రీకాంత్ రెడ్డి, మరియు భువనగిరి, ఆత్మకూరు మండలముల యంపిడిఒలు, యంపిఓలు, ఎపిఓలు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్‌లు, సాంకేతిక సహాయకులు కంప్యూటర్ ఆపరేటర్లు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

జనం కేరింతలు.. రైతుల ఆక్రందనలు

- **అకాల వర్షంతో తడిసిన ధాన్యం.. ఎండతాపం తగ్గడంతో జనంలో ఉల్లాసం**

నవతెలంగాణ-రామన్నపేట



ఆదివారం రాత్రి మండల కేంద్రంతో పాటూ పలు గ్రామాలలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం కురవడంతో రైతాంగంలో ఆందోళన వ్యక్తం కాగా.. ప్రజలు వేసవి వేడిమి సేదతీరుతో కేరింతలు కొట్టారు. రాత్రి ఆకాశంలో ఒక్కసారిగా ఉరుములు, మెరుపులు ఒక అర్ధగంట పాటు రావడంతో యుద్ధ వాతావరణం తలపించాయి. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు అమ్మకానికి పోసిన ధాన్యం రాశులపై కప్పిన పట్టాలు లేచిపోయి ధాన్యం రాశులు తడిసిపోవడంతో పాటు ధాన్యం రాశుల కిందకి వర్షపు నీరు చెరి వడ్లు తడిసి ముద్దయ్యాయి. మండలంలోని దుబ్బాక, ఉత్తటూరు, బాచుప్పల, లక్ష్మాపురం, ఎన్నారం, సిరిపురం, వెల్లంకి గ్రామాల్లోని మామిడి తోటల్లోని మామిడికాయలు ఈదురు రాలికి నెలరాలయి. గత నెల రోజులుగా సుమారు 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో పాటు వడగాలు ఇస్తూ ఉక్కపోతతో తల్లడిల్లిన మండల ప్రజలు ఆదివారం రాత్రి వచ్చిన అకాల వర్షానికి సేద తీరుతూ కేరింతలు కొట్టారు.

వివాహానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండల కేంద్రానికి చెందిన చిలువేరు పద్మ నరసింహల కుమార్తె వివాహానికి బీఆర్ఎస్ నాయకులు జక్కిడి ధన్వంత రెడ్డి రెండు క్వింటాళ్ల బియ్యం అందజేశారు. వధువు తల్లిదండ్రులు చిన్నప్పుడే మృతి చెందడతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కుటుంబ పరిస్థితిని గమనించి బీఆర్ఎస్ నాయకులు బియ్యం పంపిణీ చేశారు. ఈ బియ్యాన్ని సోమవారం గ్రామశాఖ ఆధ్వర్యంలో వధువు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ బిక్షం,కార్యదర్శి ఎడ్ల సత్తయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ బొడ్డుపల్లి గాలయ్య,జక్కిడి యాదిరెడ్డి, రాసాల వెంకటేశం, సోమనబోయిన చంద్రశేఖర్,రాచకొండ గిరి, వడ్డేపల్లి రాములు, పాలకుర్ల స్వామి, చిలువేరు వెంకులు, మురళి, రమేష్,రాకేష్, ఉప్పరగోని లింగస్వామి ఉన్నారు.

ప్రజా పోరాటాల సారథిని గెలిపించండి

- **సీపీఐ(ఎం) జిల్లా నాయకులు జి. శ్రీనివాసచారి**

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



ప్రజా పోరాటాల సారథి సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి ఎంపీగా గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాసచారి కోరారు. సోమవారం మండలంలోని వాయిల్లపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జహంగీర్ 35 ఏళ్ల నుండి పేద ప్రజల కోసం పోరాడుతున్న నాయకుడన్నారు. నిరంతరం ప్రజల మధ్యన ఉండి ప్రజల సమస్యలు ఇండ్లు, ఇళ్ల స్థలాలు, వృద్ధాప్య పెన్షన్లు, జిల్లాకు సాగు, త్రాగునీరు వంటి సమస్యలపై నిరంతరం పోరాడుతున్నట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల నరసింహ, శాఖ కార్యదర్శి కుక్కల అంజయ్య,పొదిలి నరసింహ, చిత్తకాయల సత్తయ్య, చింతకాయల నరసింహ, కోల పుల్లయ్య, పర్సనబోయిన అంజయ్య, చింతకాయల లింగస్వామి, ఎంపల్ల మారయ్య, గుంటోజు బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘన



నవతెలంగాణ-బీబీనగర్

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భారత ఎలక్షన్ కమిషన్ దేశమంతటా ఎన్నికల కోడ్ అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. కానీ బీబీనగర్ మండల కేంద్రంలో మాత్రం ఎన్నికల నియమాలని పట్టించుకోని మండల స్థాయి అధికారులు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ ఈనెల 17న శ్రీరామనవమి పండుగ సందర్భంగా బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ అధ్యక్షులు పివి శ్యాంమ్ సుందర్ రావు ఫ్లెక్సీని స్థానిక పోచంపల్లి కుడలి వద్ద ఏర్పాటు చేసి పక్షం రోజులు గడుస్తున్నా ఫ్లెక్సీలని అధికారులు తొలగించలేదు. అంతేకాకుండా స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో పివీ శ్యాంసుందర్రావు తన ఫౌండేషన్ ద్వారా తాహశీల్దార్ కార్యాలయానికి వాటర్ ఫ్రిడ్జ్‌ను విరాళంగా అందజేశారు. సదరు ఫ్రిడ్జ్‌పై పివీ శ్యాంసుందర్ పేరును కనిపించే విధంగా అధికారులు ఏర్పాటు చేయడం కోడ్ ఉల్లంఘన కాదు అని అధికారుల మదిలో ఉన్నట్టుందా లేక అధికారులు కాషాయం పార్టీకి కొమ్ముకాస్తున్నారా అనే విధంగా ఉందని పలువురు నాయకులు వాపోతున్నారు. ఎన్నికల నియమావలి ప్రకారం ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ఎలాంటి రాతలు, కానీ రాజకీయ నాయకుల పేర్లు, కానీ ఫోటోలు, కానీ ఉండకూడదు మరి వీటిపై అధికారులు ఏం చర్యలు తీసుకుంటారు చూడాలి.

క్షణికావేశంలో జీవితాన్ని శూన్యం చేసుకోవద్దు

- **విద్యార్థులకు జిల్లా వైద్యాధికారి వై పాపారావు సూచన**

నవతెలంగాణ-భువనగిరి



జీవితం ఒక వరమని క్షణికావేశంలో దాన్ని శూన్యం చేసుకోవద్దని, చదువు అనేది జీవితంలో ఒక భాగం మాత్రమేనని జిల్లా వైద్య అధికారి వై పాపారావు విద్యార్థులకు సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. ఇంటర్ పదవ తరగతి ఫలితాలు రాబోతున్న సందర్భంగా తల్లిదండ్రులకు విద్యార్థులకు ఆయన పలు సూచనలు చేశారు. చదువు జీవితంలో ఒక భాగం మాత్రమేనని, చదువే జీవితం కాదని, చదువు రానివారు లేదా చదువు ఫెయిల్ అయినవారు వ్యాపారం చేస్తూ జీవితంలో ఎంతో ఉన్నత స్థానం సంపాదించిన వారు ఎందరో ఉన్నారన్నారు. చదువులో ఫెయిల్ అయినంత మాత్రాన జీవితము అయిపోయినట్టు కాదు ఇంకా ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. ఒక్కొక్కరికి తనలో ఒక కల లేదా ఒక ఇష్టం ఉంటుంది దానిని మీరు గుర్తించిన మీ జీవితం ఆ వైపుగా సాగిపోవచ్చు వెతికితే ఎన్నో అవకాశాలున్నాయన్నారు. ఫెయిల్ అయిన వారు ఎలాంటి ఒత్తిడికి గురికావద్దన్నారు. మీ అమ్మానాన్నలకు, అన్నదమ్ములకు, అక్క చెల్లెలు, బంధువులకు, కన్నీరు మిగిల్చవద్దు వారితో కలిసి జీవించాలని దృఢంగా ఉండాలి ఏదైనా సాధించగలనని నమ్మకము పెంచుకోవాలన్నారు. మీ చుట్టు ప్రక్కల ఎంతోమంది చదువుకున్న ఫెయిల్ అయి ఏం చేస్తున్నారో చూడాలన్నారు. ఒంటరిగా ఉండకూడదు మిత్రులతో బంధువులతో కలిసి ఉండాలన్నారు. తల్లిదండ్రుల్లారా పిల్లలపై ఒత్తిడి చేయకండి చదివే ముఖ్యము కాదు దానికన్నా మీ పిల్లలే మీకు ముఖ్యమని తెలుసుకోవాలన్నారు. మీ ఒత్తిడి వల్ల మీకు పిల్లలు లేకుండా పోతే అది తీరని లోటు అని గుర్తించండి ఎవరో మెచ్చుకుంటారని,హేళన చేస్తారని వారి గూర్చి వచ్చే ఆలోచనలు తుడిచి పెట్టాలన్నారు. మానసికంగా, ఏమైనా ఒత్తిడిలు ఉన్నట్లయితే మీ పిల్లలను డాక్టర్ ప్రీతి స్వరూప్ సైకియాట్రిక్ జిల్లా ఆసుపత్రి భువనగిరిలో ఉంటారు వారిని సంప్రదించాలన్నారు. మీ సమస్యలకు పరిష్కారము చూసుకోండి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 14416కు ఫోన్ చేసినట్లయితే మీ సమస్యలకు పరిష్కారము దొరుకుతుందన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్**

నవతెలంగాణ-భువనగిరి



మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద కార్పొరేట్ బీజేపీని ఓడించాలని శ్రామిక ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ భువనగిరి నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం సుందరయ్య భవన్ భువనగిరిలో భువనగిరి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో భాస్కర్ పాల్గొని మాట్లాడారు. దేశంలో పదేళ్ల పాలన కొనసాగించిన బిజెపికి ముగింపు పలకాలని కోరారు. అధిక ధరలు నిరుద్యోగము ఆర్థిక సంక్షోభం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర కష్టాల పాలయ్యారని ఆవేదన వెలిబుచ్చారు. ఎలక్ట్రోల్ బాండ్స్, పెద్ద నోట్ల రద్దు రఫెల్ యుద్ధ విమానాలకు కొనుగోలులో బిజెపి అవినీతి చర్యలకు పాల్పడిందని అన్నారు. వ్యవసాయ సంక్షోభం వల్ల రైతాంగం చితికిపోయిందని అన్నారు. లక్షలాది మంది రైతులు మోడీ ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల ఆత్మహత్యలు చేసుకున్నారని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనాలు పెంచకుండా పని గంటలు పెంచి భారాలు మోపిందని అన్నారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ మతోన్మాద చర్యలతో ప్రజల ఐక్యతను దెబ్బతీస్తున్న బిజెపిని చిత్తశుద్ధిగా ఓడించి దేశ సమైక్యత సమగ్రతను ప్రజాస్వామ్యాన్ని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అందుకు ప్రజల తరఫున ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న సిపిఎం అభ్యర్థి జహంగీర్ గారి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జే. వెంకటేష్, జగదీష్, కొండమడుగు నర్సింహ, రాష్ట్ర నాయకురాలు ఆశలత, వంగూరి రాములు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ , బీబీనగర్ పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు లావుడియా రాజు, పల్లెర్ల అంజయ్య, మంచాల మధు పాల్గొన్నారు.

సమసమాజ నిర్మాణానికి లెనిన్ కృషి

- **సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు**

నవతెలంగాణ-భువనగిరి



సమ సమాజ నిర్మాణానికి కృషి చేసిన మహనీయుడు లెనిన్ అని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. సోమవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో లెనిన్ 154వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1915లో లెనిన్ ప్రపంచ యుద్ధ ప్రమాదాన్ని రష్యా దేశంలో అంతర్యుద్ధంగా మార్చి కార్మిక వర్గం ద్వారా విప్లవాన్ని విజయవంతం చేశారన్నారు. భారతదేశంలో రోజురోజుకు నిరుద్యోగం, ఆకలి, అసమానతలు పెరిగిపోతున్నాయన్నారు. దేశంలో 60 శాతం సంపద ఒక శాతం మంది కార్పొరేట్ వ్యక్తుల దగ్గర ఉందని అన్నారు. పదేండ్ల మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు రుణ మాఫీలు ప్రకటిస్తూ ప్రజలపై పన్నుల భారాన్ని, అధిక ధరల భారాన్ని మోపిందన్నారు. నేడు జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో మరొకసారి గెలుపొందడం కోసం మతోన్మాద బీజేపీ పార్టీ రాజ్యాంగ సంస్థలను తమ జేబు సంస్థగా వాడుకుంటుందన్నారు. ఈ సమావేశంలో డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్,ఏఐవైఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ ,డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్ష కాసపాక దయాకర్, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల లింగస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, కొమ్ము బాల నరసింహ పాల్గొన్నారు.

కళాశాలల రిజిస్ట్రేషన్‌కు ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రైవేటు జూనియర్ కళాశాలలను 2024-25 విద్యా సంవత్సరమునకు గాను నూతనంగా ఎంపిక చేసేందుకు రెసిడెన్సియల్ వసతి కలిగి విద్యాబోదనతో ఉన్నత ప్రమాణాలు కలిగి ఉంది. కంపిటేటీవ్ పరీక్షల్లో ఎక్కువ సంఖ్యలో ఉత్తీర్ణత శాతాన్ని కలిగి ఉన్న కళాశాలలు ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోనవలసిందిగా కోరారు. ఆసక్తి గల కళాశాలలు నేటి వరకు ఐదు సంవత్సరాలకు సంబందించిన అకాడమిక్ ప్రొఫైల్‌తో పాటు ఈ పాస్ వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్‌లో కళాశాల యొక్క ఈ పాస్ యూసర్‌ఐడి, పాస్ వర్డ్‌లతో లాగిన్ అయి తమ కళాశాలలను రిజిస్ట్రేషన్ చేసుకొని జిల్లా కార్యాలయములో హార్డ్ కాపీని సంబంధిత ద్రువపత్రములతో తేది. 27.04.2024 సాయంత్రం 5.00 గంటల లోపు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయము, రెండవ అంతస్తు, రూమ్ నెంబర్, యస్. 17, కలెక్టర్ కాంప్లెక్స్, రాయగిరిలో సమర్పించాలని కోరారు. ఆ తదుపరి సమర్పించిన హార్డ్ కాపీలు స్వీకరించబడవు. ఈ పథకం క్రింద ఎంపిక కాబడిన కళాశాలలకు కార్పోరేట్ కళాశాల పథకం క్రింద ప్రవేశములు పొందిన విద్యార్థులకు గాను సంబంధిత కళాశాలలకు ప్రభుత్వం వారు నిర్దేశించిన ఫీజు రూ. 35,000 వేలు ప్రతి విద్యార్థికి మరియు ప్యాకేట్ మనీ క్రింద రూ. 3,000 వేలు చెల్లించడం జరుగుతుంది.

ప్రకృతి పరిరక్షణతోనే మానవాళికి మనుగడ

- **జలసాదన సమితి జాతీయ అధ్యక్షులు, దుశ్చర్ల సత్యనారాయణ**

నవతెలంగాణ-రామన్నపేట



ప్రకృతి పరిరక్షణతోనే మానవాళికి మనుగడ ఉంటుందని జలసాదన సమితి జాతీయ అధ్యక్షులు, దుశార్ల సత్యనారాయణ, సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు తెలిపారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలోని కక్కిరేణి గ్రామంలో నిర్వహించిన ధరిత్రి దినోత్సవంలో వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న కాలుష్యం, విచ్చలవిడిగా వినియోగమవుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు, రసాయనాలు వినియోగంతో భూమి దెబ్బ తింటుంది. సహజ వనరుల వినియోగం అదుపు తప్పిందన్నారు. ప్రతి ఒక్కరూ సహజ వనరులను కాపాడుకోవడం తో పాటు, భూతాపం కట్టడికి చర్యలు తీసుకోవాలి. విరివిగా మొక్కలు నాటి పచ్చదనం పెంచాలి కోరుతూ ధరిత్రి దినోత్సవ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటి అనంతరం ధరిత్రి ప్రతిజ్ఞ తో పాటు ఓటర్ చైతన్య ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అక్షర అనాధ ఆశ్రమ నిర్వాకుడు మేదరి కిరణ్ కుమార్, సామాజిక కార్యకర్త వెంకటేష్, సిఐడిసి ఇన్స్ట్రక్టర్ మెట్టు మధు, రాధ, అజ్మద్, అర్జున్, డేమో నవ్య, కన్నెబోయిన యాదయ్య, విజయలక్ష్మి, సైదమ్మ, కనకమ్మ, యశోద, అనిత, అశ్విని, అఖిల, సరిత, నర్మద, అశ్విని, మమత పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై పోరాటాలు చేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి

నవతెలంగాణ-భువనగిరి



ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌కు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నరసింహ పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని నందనం, ముస్తాలపల్లి గ్రామాలలో సీపీఐ(ఎం) అభ్యర్థి గెలుపును కోరుతూ ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక కూలీ భూమి పోరాటాలు కార్మికుల కర్షకుల హక్కుల కోసం అనేక సమరశీల పోరాటాలు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ గెలిస్తే ఈ ప్రాంతాన్ని విద్య వైద్యం ఉపాధి పరంగా ముందు భాగంలో పెట్టడానికి కృషి చేస్తారన్నారు. ప్రజలందరూ ప్రజల పక్షాన ప్రజల మధ్యన ఉండే జహంగీర్ ని గెలిపించాలని వారు కోరినారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, మండల కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, నాయకులు కళ్లెం లక్ష్మీ నరసయ్య, భూపాల్ రెడ్డి, లచ్చిరెడ్డి, సిద్ధిరాములు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | ఏప్రిల్ 23, 2024 | www.navatelangana.com

పలువుర్ని పరామర్శించిన ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కుర్ర అభిలాష్ తండ్రి కుర్ర రమేష్, నకిరేకల్ పట్టణానికి చెందిన కొండ వెంకన్న అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం ఇరువుర్ని పరామర్శించారు.ప్రస్తుత ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

పలు కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-రాజాపేట



మండలంలోని పలు బాధిత కుటుంబాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సోమవారం సాయంత్రం పరామర్శించారు. మండలంలోని కాల్వపల్లి గ్రామంలో కాకల్లా చంద్రకల విద్యుత్ షాక్‌తో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. నర్సాపురం గ్రామంలో రాగళ్ల మల్లేష్ అనారోగ్యంతో మృతిచెందాగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. తన కుమారుడు అమరేందర్‌కు అండగా ఉంటామని బీర్ల ఐలయ్య తెలిపారు. అదే గ్రామంలో యమ్మ యాదగిరి రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆ కుటుంబన్నీ పరామర్శించారు. కాంగ్రెస్ రాజపేట మండల అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

బీజేపీ అధికారంలోకొస్తే ఉపాధి హామీ చట్టం ఉండదు

- జహంగీర్‌కు ఓటేసి గెలిపించాలి
- ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోండి
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య

నవతెలంగాణ-కేతెపల్లి

బీజేపీ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ చట్టం ఉండదని, దానిని కాపాడుకోవడం కోసం సీపీఐఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగర్‌కు ఓటేసి ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలని ఆపార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి .నాగయ్య తెలిపారు.సోమవారం నల్లగొండ జిల్లా కేతెపల్లి మండలం చీకటిగూడెం గ్రామంలో జరుగుతున్న ఉపాధిపనులను పరిశీలించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కార్మికులతో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం పదేండ్ల నుండి కేంద్ర బడ్జెట్లో నిధులు కుదిస్తూ చట్టాన్ని నీరుగారిచే పద్ధతుల్లో వ్య వరిస్తూ ఉపాధిహామీ చట్టం లేకుండా చేయడం కోసం అనేక మార్పులు చేర్పులు ఉపాధిహామీలో తీసుకురావడం జరిగిందని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో నిధులు తగ్గించడం మూలంగా ఉపాధి కార్మికులు పనిచేసిన వాటికి పెద్దఎత్తున బకాయిలు పేరుకు పోయాయని,గతేడాదితో పాటు ఈ సంవత్సరం పనిచేసిన కార్మికులకు ఆరేడు వారాల బిల్లులు రాకపోవడం



మూలంగా కూలీలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో యూపీఏ-1 ప్రభుత్వం ఉపాధిహామీ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు.ఈ చట్టం నిలబడాలంటే తిరిగి పార్లమెంట్లో వామపక్ష ఎంపీల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని చెప్పారు.అందుకోసమే వ్యవసాయ కార్మికులంతా సీపీఐ(ఎం) భువనగిరి అభ్యర్థి జహంగీర్‌కు ఓట్లేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. పనిచేసే చోట నీడ నీరు ప్రైమరీ చికిత్స కోసం మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీలకు అనుమతిస్తూ 18 94 జీవోను తీసుకురావడం జరిగిందన్నారు.కానీ పని చేసే చోట ఎక్కడ కూడా కనీస సౌకర్యాలు కల్పించడం లేదని, కాబట్టి పంచాయతీ కార్యదర్శుల మీద చర్య తీసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వం ఏప్రిల్ ఒకటి నుండి 300 రూపాయలు కూలి ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది కానీ ఎర్ర టండలో పనిచేస్తున్న కూలీలకు నూరు రూ.150 కి మించి రావడం లేదని చెప్పారు.కరువును తీవ్రమైన ఎండలను దృష్టిలో పెట్టుకొని చట్టం వచ్చినాటి నుండినేటి వరకు రెగ్యులర్‌గా పని చేస్తున్న కార్మికులకు కొలతలు లేకుండా, ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారంగా రోజు కూలి 300 రూపాయలు కూలీలకు అమలు చేయాలని కోరారు. మోడీ పాలనలో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని, పేదవాడు కొనుక్కొని తినే పరిస్థితుల్లో లేకుండా పోయిన దుస్థితి ఏర్పడిందని డీజిల్, పెట్రోల్, గ్యాస్‌తో పాటు అన్ని ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు.ధరలు పెంచి పేదలపైన వారాలు మోపుతున్న బీజేపీని కచ్చితంగా ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్నవెంకులు, మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య ,మండలనాయకులు కోట లింగయ్య, నాగమ్మ పద్మ,యాదగిరి, సాలమ్మ,వెంకట్రావు, రాములు, లింగయ్య పాల్గొన్నారు.

పదిమంది.. పది సెట్ల నామినేషన్లు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నాల్గో రోజైన సోమవారం 13-నల్గొండ పార్లమెంట్ స్థానానికి మొత్తం 10 మంది అభ్యర్థులు, 10 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో 6 గురు పార్టీ అభ్యర్దులు ఆధార్ పార్టీ, బీజేపీ, ఎంసీపీఐ(యూ), తెలంగాణ సకలజనుల పార్టీ, రిపబ్లికన్ సేన పార్టీ, ధర్మసమాజ్ పార్టీ, నలుగురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. కాగా బీజేపీ,ఎంసీపీఐ(యూ), ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) అభ్యర్థులు రెండోసారి నామినేషన్ దాఖలు చేశారు.

వివరాలిలా...

అలియాన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ తరఫున సోమవారం (1) సెట్ నామినేషన్ దాఖలు చేసిన ఏడనాగ్ పుల్లారావు, బీజేపీ అభ్యర్థిగా నల్గొండ పార్లమెంట్ స్థానానికి మరో సెట్ నామినేషన్ దాఖలు చేసిన శానంపూడి సైదిరెడ్డిఈనెల 18న ఒక సెట్, సోమవారం తిరిగి ఇంకో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఎంసీపీ(యూ) పార్టీ తరపున నల్లగొండ పార్లమెంట్ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన వస్కుల మట్టయ్య. ఈనెల 19న ఒక సెట్, సోమవారం మరో సెట్ దాఖలు చేశారు.తెలంగాణ సకలజనుల పార్టీ తరపున నల్గొండ పార్లమెంటు స్థానానికి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసిన నందిపాటి జానయ్య.ధర్మ సమాజ్ పార్టీ తరపున నల్లగొండ పార్లమెంట్ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన తలారి రాంబాబు.ఈనెల 19న ఒక సెట్, సోమవారం మరో సెట్ దాఖలు చేశారు.నల్గొండ పార్లమెంట్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసిన మర్రి నెహెమియా.నల్గొండ పార్లమెంటు స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసిన పానుగోతు లాల్‌సింగ్‌నాయక్. నల్గొండ పార్లమెంట్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసిన చీదల్ల వెంకట సాంబశివరావు.నల్గొండ పార్లమెంటు స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసిన లింగం కృష్ణ. రిపబ్లికన్ సేన పార్టీ తరపున నల్గొండ పార్లమెంట్ స్థానానికి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసిన వంగపల్లి కిరణ్.వీరంతా నల్గొండ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి దాసరి హరిచంద్రకు నామినేషన్ పత్రాలను సమర్పించారు.



11 మంది అభ్యర్థులు 15 సెట్ల నామినేషన్లు దాఖలు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నాలుగవ రోజైన సోమవారం 11 మంది అభ్యర్థులు 15 సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారి హనుమంతు కే జెండగే తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా క్యామ మల్లేష్ 3 సెట్లు, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా నల్ల కరుణాకర్ రెడ్డి ఒక సెట్, స్వతంత్ర్య అభ్యర్థిగా వరికుప్పల కృష్ణ ఒక సెట్, పీపుల్స్ ప్రొటెక్షన్ పార్టీ అభ్యర్థిగా వింధ్యాల సదానందరెడ్డి 2 సెట్లు, స్వతంత్ర అభ్యర్థిగా భాషబోయిన లక్ష్మయ్య ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థిగా కొంగరి మల్లయ్య ఒక సెట్, తెలంగాణ రిపబ్లిక్ పార్టీ అభ్యర్థిగా కందాడి మణిపాల్ రెడ్డి ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థిగా గాదెపాక అనిల్ కుమార్ ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థిగా ఈదుల వీర పాపయ్య రెండు సెట్లు, స్వతంత్ర్య అభ్యర్థిగా నక్కల సురేందర్ ఒక సెట్, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా కొంగర లింగస్వామి రెండవ సెట్ దాఖలు చేశారు.

ధాన్యం కొనుగోలులో ఇబ్బందుల్లేకుండా చూడాలి

- రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయడం అభినందనీయం
- చివరి వరకు ఇదే ఉత్సాహాన్ని కొనసాగించాలి
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్.చౌహాన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి. చివరి వరకు ఇదే ఉత్సాహాన్ని కొనసాగించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహన్ సూచించారు.నల్గొండ జిల్లాలో రికార్డు స్థాయిలో యాసంగి దాన్యాన్ని కొనుగోలు చేయటమే కాకుండా 213 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం పట్ల కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్, జిల్లా అధికారులను అభినందించారు. 2023-24 యాసంగి ధాన్యం సేకరణ పై సోమవారం హైదరాబాద్ నుండి ఆయన అన్ని జిల్లాల పౌరసరఫరాల శాఖ అధికారులు,వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 2022-23 యాసంగి ధాన్యానికి సంబంధించి గత సంవత్సరం ఏప్రిల్ 20 నాటికి నల్గొండ జిల్లాలో 78,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి కేవలం 7 కోట్ల రూపాయలు చెల్లింపులు చేశారని, ఈ సంవత్సరం యాసంగి ధాన్యం కొనుగోలులో భాగంగా ఇప్పటివరకూ రెండు లక్షల 4000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా, 213 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం అభినందనీయమని అన్నారు. రాబోయే రోజులలో సైతం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సూచించారు. నల్గొండ జిల్లాలో 2023 -24 యాసంగి ధాన్యం కొనుగోలు పై జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు పౌరసరఫరాల శాఖ కమిషనర్ కు వివరిస్తూ ఆదివారం కురిసిన వర్షానికి నల్గొండ జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు కలగలేదని, ప్రత్యేకించి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం తడవలేదని, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన,రెవెన్యూ అదనపు కలెక్టర్ ల పర్యవేక్షణ మేరకు సంబంధిత శాఖల అధికారుల సహకారంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరిపోయినన్ని టార్పాలిన్లు, ఇతర ఏర్పాట్లు చేయటం వల్ల వర్షానికి ధాన్యం తడవకుండా రక్షించుకోగలిగామని తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలులో భాగంగా నల్గొండ జిల్లాలో ఏ రోజు కొన్న దాన్యాన్ని ఆరోజే మిల్లులకు తరలిస్తున్నామని, ఇందుకుగాను జిల్లా వ్యాప్తంగా 500 లారీలను ఏర్పాటు చేసి ఎప్పటి ధాన్యం అప్పుడే మిల్లులకు పంపిస్తున్నట్లు తెలిపారు.మండల స్థాయిలో ఏపీఎంలు, మానిటరింగ్ అధికారులతో పాటు, తహసీల్దార్లు ధాన్యం కొనుగోళ్లను పర్యవేస్తున్నారన్నారు. జిల్లా స్థాయిలో జిల్లా పౌరసరఫరాల అధికారి, కో-ఆపరేటివ్ అధికారి, డిఆర్డిఓ, జిల్లా వ్యవసాయ అధికారి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు.యాసంగి ధాన్యం కొనుగోలు పై ప్రతిరోజు జిల్లా కలెక్టర్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఇచ్చే సూచనలు, ఆదేశాలను తూ.చా తప్పకుండా పాటిస్తూ ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు వెల్లడించారు. రైస్ మిల్లుల వద్ద ఎలాంటి అన్లోడింగ్ సమస్య లేదని, ఎప్పటి దాన్యాన్ని అప్పుడే మిల్లర్లు అన్లోడ్ చేసుకునే విధంగా జిల్లా కలెక్టర్ మిల్లర్లతో తరచూ సమావేశాలు నిర్వహించి సూచనలు ఇవ్వడం జరిగిందని ఆయన వెల్లడించారు. రైస్ మిల్లర్లతో డిప్యూటీ తహసిల్దారులు, వ్యవసాయ అధికారుల సమన్వయంతో సమస్యలు లేకుండా పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా నుండి జిల్లా పౌర సరఫరాల మేనేజర్ నాగేశ్వరరావు, జిల్లా కోపరేటివ్ అధికారి కిరణ్‌కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, డీఆర్డీఓ పీడీ నాగిరెడ్డి హాజరయ్యారు.

ఓటమిని అంగీకరించిన రేవంత్‌రెడ్డి

- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి
- కాంగ్రెస్ అభ్యర్థి క్యామ మల్లేష్ నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-భువనగిరి



కాంగ్రెస్ పార్టీ భువనగిరి మీటింగ్ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వాఖ్యలు వింటేనే అర్థమవుతుందని ఆయన తన పార్టీ ఓటమిని అంగీకరించాడని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ప్రజలకు ఏమిచేయలేక ప్రజలకు చెప్పడానికి ఏమి లేక కొత్తగా మళ్ళీ ప్రజలను మోసం చేయడానికి చెప్పలేక ఫ్రస్టేషన్లో కేసీఆర్‌ను తిట్టి బతుకుతుండు అని ఆరోపించారు. సంస్కారహీనమైన భాష మాట్లాడుతూ రోత మాటలు తప్ప ప్రజలుకు అవసరమైన ఏ ఒక్కటైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి120 రోజులు అవుతున్నా పరిపాలన ఎక్కడ ఉందన్నారు. జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తాటాకుల చప్పులకు ఎవరు భయపడరన్నారు. మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు చేయలేని వాగ్దానాల నుంచి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకుందన్నారు. మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి, గాదారి కిషోర్, చిరుమర్తి లింగయ్యలు మాట్లాడారు. పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ మాట్లాడుతూ భువనగిరి చైతన్యాన్ని చూసిన రేవంత్ రెడ్డి సెంటిమెంటుతో ఓట్లను రాబట్టాలని చూస్తున్నాడని విమర్శించారు. రేవంత్ రెడ్డి నోరుతెరిస్తే అబద్ధాలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి, మాజీ, బూడిద బిక్షమయ్య, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇండియా కూటమి పార్టీలను విస్మరిస్తున్న కాంగ్రెస్



- సీపీఐ(ఎం)పై సీఎం అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కేరళ రాష్ట్రంలో పరోక్షంగా బీజేపీకి సహకరిస్తూ వామపక్ష ప్రజాతంత్ర కూటమిను(ఎల్‌డీఎస్)ని ప్రధానంగా ముఖ్యమంత్రి పినరయ విజయన్ వ్యక్తిగతంగా లక్ష్యం చేసుకొని సీఎం రేవంత్‌రెడ్డి అవాక్కుల, చవాక్కులు విసురుతూ, అహంకారపురుతంగా మాట్లాడుతున్న మాటలను ఉపసంహరించుకొని ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీపీఐఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం. ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేరళ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి రాహుల్‌గాంధీ మెప్పు పొందడానికి తమభక్తిని చాటుకోవడానికి దిగజారుడు మాటలు మానుకొని ఇండియా కూటమి భాగస్వామ్యమైన పార్టీలను కలుపుకొని వెళ్లాల్సి ఉండగా విస్మరిస్తున్నారన్నారు.పదేండ్ల మోడీ పాలనలో రాజ్యాంగానికి మూల స్తంభాలైన లౌకిక ప్రజాస్వామ్యం, ఆర్థిక సర్వభౌమత్వం, సమాఖ్యవ్యవస్థ, సామాజిక న్యాయాల్ని కూర్చుతున్న తీరును భారత ప్రజలు చూస్తున్నారని చెప్పారు. భారత రాజ్యాంగాన్ని ప్రజాసామ్యన్ని, భారత రిపబ్లిక్-లౌకిక ప్రజాస్వామిక స్వభాన్ని కాపాడేందుకు బీజేపీని ఓడించే లక్ష్యంతో 'ఇండియా కూటమి' భాగస్వామ్యంతో కలిసి పనిచేయడం జరుగుతుందన్నారు సీపీఐ(ఎం) 60 స్థానాలలో పోటీ చేస్తూ వామపక్షాలన్ని కలిసి 100 స్థానాలలో అభ్యర్థులు ఉన్నారన్నారు.ప్రస్తుతం కేరళలో యూడీఎఫ్ నుంచి, కాంగ్రెస్ నుంచి చాలామంది నాయకులు బీజేపీ పక్షాన చేరుతున్నారని అది జీర్ణించుకోలేని రేవంత్‌రెడ్డి కమ్యూనిస్టు ప్రభుత్వం అవినీతి గురించి మాట్లాడటం కొత్త బిచ్చిగాడు - పొద్దెరుగని విధంగా ఉందన్నారు.రేవంత్‌రెడ్డి సీఎం అయిన తర్వాత మిత్రువులు, శత్రువులెవరో కనబడడం లేదన్నారు.బీజేపీకి వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేస్తున్న కమ్యూనిస్టులపై మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఓటుకు నోటు సంగతి కేసు ముందుకు రాకుండా మోడీ పెద్దన్నతో రేవంత్‌రెడ్డి చేతులు కలిపి కాంగ్రెస్ శ్రేణులను బీజేపీకి వ్యతిరేకంగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు.కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ సోనియా గాంధీ 1500 కోట్లకు సంబంధించి అపరాధ రుసుము కట్టాలని కేసు నమోదయ్యిందని దీన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండించిందన్నారు.పార్లమెంట్‌లో రాహుల్‌గాంధీని ప్రతిపక్ష పార్టీలను బహిష్కరించి మోడీకి వ్యతిరేకంగా పోరాడినప్పుడు మద్దతు ఇచ్చిన విషయం కాంగ్రెస్ మరిచిపోయి మాట్లాడుతున్నారన్నారు.నోట్ల రద్దు, రైతులపై నల్ల చట్టాలు,307 ఆర్టికల్, కార్మిక చట్టాల సవరణ వంటి ప్రతి చట్టాన్ని సమర్థిస్తూ పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఎంపీలు ఓటు వేశారని చెప్పారు. ఈ సమావేశంలోఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వైస్ఎంపీపీ కల్లూరి యాదగిరిగౌడ్,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న, పట్టణ కార్యదర్శి ఐలయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రేరణా తరగతులు ఎంతో అవసరం

- జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ డివిఆర్ తేజోకార్తీక్

నవతెలంగాణ-నల్లగొండటౌన్



విద్యార్థులు యువత ఉన్నత స్థానానికి చేరడానికి విలువల నేర్పడానికి లక్ష్యసాధనకై పరుగులు పెట్టడానికి ఇలాంటి ప్రేరణ తరగతులు ఎంతగానో తోడ్పడతాయని జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ డీవీఆర్ తేజో కార్తిక్ తెలిపారు.ఇంపాక్ట్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నూనె సుదర్శన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జరిగిన రెండు రోజుల వ్యక్తిత్వ వికాస శిక్షణ సోమవారం ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిగా పాల్గొని మాట్లాడారు. దేశాభివృద్ధిలో విద్యార్థులు, యువత పాత్ర కీలకమన్నారు. వారిని సన్మార్గంలో నడిపించి దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయగలిగితే అతి



తొందర్లోనే మన దేశం అద్భుతమైన ప్రగతిని సాధిస్తుందని పేర్కొన్నారు.ఇలా విద్యార్థుల కోసం దేశ భవిష్యత్ కోసం సైనికుల్లాగా పనిచేసే మోటివేషనల్ స్పీకర్లను తయారు చేయడం చాలా గొప్ప విషయమని ఇంపాక్ట్ ఫౌండేషన్‌ను కొనియాడారు.అనంతరం 46 మంది మోటివేషనల్ స్పీకర్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా నల్లగొండ ఇన్‌చార్జి నూనె సుదర్శన్ మాట్లాడుతూ ఇంపాక్ట్ ఫౌండర్ శ్రీ గంపానాగేశ్వరరావు 27 సంవత్సరాలుగా వ్యక్తిత్వ వికాస తరగతులు ఉచితంగా నిర్వహిస్తున్నారని జ్ఞాన నైపుణ్యాలను పెంపొందింప చేస్తున్నారన్నారు.విద్యార్థుల కోసం దేశాభివృద్ధి కోసం పాటుపడే యువత మోటివేషనల్ స్పీకర్ కావడానికి సంప్రదించాలని కోరారు.ఈ సందర్భంగా శ్రీ కృష్ణవేణి హైస్కూల్ చైర్మెన్ మట్ట సబిత ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్, మోటివేషనల్ స్పీకర్‌గా జిల్లా సివిల్ జడ్జ్ డివిఆర్ తేజో కార్తీక్ నుండి ధ్రువీకరణపత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా వారిని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ మట్ట చెన్నయ్యగౌడ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ డైరెక్టర్స్ చెన్నయ్యగౌడ్, శ్యామ్ రాథోడ్, సరిత, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని పారుపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002-03 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధర్మ గోవర్ధన్‌రెడ్డి, నారెడ్డి రామిరెడ్డి ,కమలాకర్, శ్రీనివాస్ ,బాలరాజు కొమురయ్య, రామచంద్రయ్య, విద్యార్థులు జానకి రాములు ,రవి, రాజు, ప్రభాకర్ చారి, రాజిరెడ్డి, స్వామి, వెంకటేష్, పరమేష్, సంపత్, సప్న, భబిత, రమాదేవి తదితరు పాల్గొన్నారు.

తడిసి ముద్దైన ధాన్యం రాశులు

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ఆదివారం రాత్రి ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది దీంతో పలు గ్రామాల్లో వృక్షాలు విరిగి రోడ్లపై పడ్డాయి. మోత్కూరు వ్యవసాయ మార్కెట్లో ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది దీంతో రైతులు ఆవేదనకు గురయ్యారు. మండలంలోని దత్తప్పగూడెం, దాచారం, మూసిపట్ల, బుజిలాపురం, కొండాపురం జామ చెట్ల బావిలో వున్నా మామిడి తోటల్లో కురిసిన వర్షాలకు చేతికొచ్చిన మామిడికాయలు నేల పాలు కావడంతో రైతులు ఆవేదనకు గురయ్యారు. ఐకెపి సెంటర్లు అన్లోడింగ్ సరైన సమయానికి చేయక పోవడంవల్లనే అకాల వర్షానికి తడిసిపోయి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లినది ప్రభుత్వం వెంటనే మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని కోరారు.

25 రోజులుగా ఆరబెట్టా.. బస్తాలు ఇవ్వలేదు ధాన్యం తడిసింది: రైతు బద్దం రాంనర్సింహారెడ్డి

ధాన్యం అమ్మడానికి మార్కెట్‌లో పోసి గత 25 రోజులనుండి వడ్లు అరబెట్టి బస్తాలు కావాలని మార్కెట్ సిబ్బందిని అడిగినా బస్తాలు ఇవ్వలేదు. రాత్రి కురిసిన వర్షంతో ధాన్యం తడిసి ముద్దయింది. మోత్కూర్ మున్సిపాలిటీలో ఉండి కూడా సరైన సిబ్బంది లేరు. అధికారుల నిర్లక్ష్యం వాళ్ళ రాజకీయ నాయకుల నిర్లక్ష్యం వల్లనో మా ధాన్యం పూర్తిగా చేతికి రాకుండా పోయింది ఇకనైనా అధికారులు మేల్కొని మాకు న్యాయం చేయండి.

ప్రాథమిక పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే



నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఎన్నారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయులు బి.రాజగోపాల్ అధ్యక్షతన గ్రాడ్యుయేషన్ సెరెమోనీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు వివిధ రూపాలలో ఆర్థిక వస్తు సామాగ్రి రూపంలో సహకరించిన దాతలకు సన్మానం నిర్వహించడంతోపాటు డిప్యూటేషన్‌పై వచ్చిన టీచర్ వెంకటేశమును సన్మానించారు. అలాగే గురుకుల సీట్లు సాధించిన 8 మంది విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జి నగేష్ మాట్లాడారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు రాజగోపాల్ మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాలకు సహకరించిన మెట్టు మహేందర్ రెడ్డి, వి. హరిబాబు లక్ష్మి ఏనుగు రామ్ రెడ్డి రేవతి, లగ్గాల స్వామి కళమ్మ, కొండూరు శంకర్, వి. రమేష్ (ఎస్ జి టి) సునంద, నల్ల నరేందర్ రెడ్డి చైతన్య, అంబాల మల్లయ్య అమృత, మారోజు వెంకటేశ్వర చారి నాగలక్ష్మి, బాలగోని రాజు మమత, మూసోజు మహేశ్వర చారి జ్యోతి, కొల్లూరి లింగయ్య లీలమ్మ, బండమీద అశోకు రాణి దంపతులను ఘనంగా సన్మానించారు.

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు సన్మానం

నవతెలంగాణ-రాజపేట



మండల పరిధిలోని దూది వెంకటాపురం గ్రామంలో గొల్ల కురుమల ఆరాధ్య దైవం అయినా బీరప్ప కామరతి దేవతల కళ్యాణం సోమవారం ఘనంగా నిర్వహించారు. గుడి నిర్మాణ దాతలు అయిన మాజీ సర్పంచ్ వస్పరి ధనలక్ష్మి విష్ణు దంపతులు సోమవారం ఉత్సవాలకు హాజరైన ప్రభుత్వ బీర్ల ఐలయ్యకు ఘన స్వాగతం పలికి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కుల ఆచారం ప్రకారం బీర్లను గౌరవించి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం మండల అధ్యక్షులు వస్పర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి బింగి కరుణాకర్, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సీనియర్ జర్నలిస్టు మహిపాల్, సలహాదారు బాల మల్లయ్య, చిట్యాల కుమార్, వెంకటేశం, కిష్టయ్య, జానకి రాములు పాల్గొన్నారు.

బీజేపీ నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా శానంపూడి సైదిరెడ్డి నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

బీజేపీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ఆ పార్టీ నాయకులు కాసం వెంకటేశ్వర్లు, మాదగోని శ్రీనివాస్‌గౌడ్, బండారు ప్రసాద్, గోలి మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డితో కలిసి సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, ఆర్ఓ దాసరి హరిచందనకు నామినేషన్ దాఖలు చేశారు.అనంతరం పట్టణంలో వివేకానంద విగ్రహం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో సెంట్రల్ ఫుల్ ఫాస్టింగ్ మినిస్టర్ కిరణ్ రీజీజు కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డితో కలిసి ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, గోలి మధుసూదన్‌రెడ్డి, నాయకులు మాదగోని శ్రీనివాస్‌గౌడ్, కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్, కనుమంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, పోతెపాక సాంబయ్య, వివిధ మోర్చాల అధ్యక్షులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ఒకరు అక్కడికక్కడే .. మరొకరు చికిత్స పొందుతూ మృతి

నవతెలంగాణ-పెద్దవూర

రెండు మోటారు సైకిళ్లు ఢీకొని ఒకరు అక్కడికక్కడే మృతి చెంది, మరొకరు చికిత్సపొందుతూ మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి మండల పరిధిలో చోటుచేసుకుంది. పెద్దవూర ఎస్ఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం అనుముల మండలం, పంగవాని కుంట గ్రామానికి చెందిన నీలం మహేందర్(21) కిరాణా షాప్‌ను నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. అతను తన యొక్క పల్సర్ బైక్‌పై ఆదివారం తన బంధువులు ఇంటికి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తుండగా రాత్రి 10 గంటల సమయంలో పెద్దవూర శివారులోని ప్రత్తి మిల్లు సమీపంలోకి రాగానే అదే సమయంలో పెద్దవూర వైపు నుండి కొండమల్లె పల్లి వైపు బైక్‌పై వెళ్తున్న కొండమల్లేపల్లి మండలం కోర్రోని తండాకు చెందిన నేనావత్ లచ్చు(35) మహేందర్ మోటార్ సైకిల్ రెండూ ఢీ కొట్టినాయి. ఈ ఘటనలో ఇద్దరికీ తలకు బలమైన గాయాలు అయినాయి. మహేందర్ అక్కడికక్కడే చనిపోగా, లచ్చును సాగర్ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేసి అనంతరం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సోమవారం ఉదయం 1.30 గంటలకు నేనావత్ లచ్చు మృతి చెందారని తెలిపారు. మహేందర్ అవివాహితుడు, నేనావత్ లచ్చుకి భార్య మంజుల, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మహేందర్ అన్న బిక్షం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఘనంగా అంతర్జాతీయ ధరిత్రి దినోత్సవం

నవతెలంగాణ-చండూరు



అంతర్జాతీయ ధరిత్రి దినోత్సవం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదావత్ లచ్చిరాం మండలంలోని తేరట్‌పల్లి పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులతో కలిసి సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భూతాపాన్ని తగ్గించడానికి విరివిరిగా మొక్కలు నాటాల న్నారు.సమస్త ప్రాణికోటికి జీవన ఆధారం భూమి అని, అటువంటి భూమి కాలుష్యం కాకుండా చూసుకోవాలన్నారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్‌రావు,సాయిరాం, నర్సింహ, రాణి,మల్లేశం, వెంకటేశ్వర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

అసమానతలు లేని సమాజం ఏర్పాటు కావాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



అసమానతలు లేని సమాజం ఏర్పాటైనప్పుడే దోపిడీ తగ్గుతుందని పేదలకు న్యాయం జరుగుతుందని అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కోటేశ్వరరావు అన్నారు సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శ్రామిక భవన్‌లో పార్టీ 55వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పార్టీ పతాకాన్ని ఐఎఫ్‌టీయూ నాయకుడు నూకల చంద్రం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి ఓటు లక్ష్మయ్య, కాకిఅజయ్, కామళ్ల నవీన్, నర్సింహారావు, చందర్‌రావు, కోడి సైదులు,అంజయ్య, కనకారావు, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

మోడీ మూడోసారి అధికారంలోకొస్తే దేశాన్ని అమ్మేస్తాడు

- పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి
- భువనగిరి కోటపై ఎర్రజెండా ఎగరాలి
- మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



నవతెలంగాణ-మునుగోడు

బీజేపీ అధికారంలోకి మూడోసారి వస్తే దేశాన్ని స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు హోల్‌సేల్‌గా అమ్మేస్తాడని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.సోమవారం నల్లగొండజిల్లా మునుగోడు మండలకేంద్రంలో సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ గెలిపించాలని కోరుతూ కళాకారుల బందంతో వాడవాడనా ర్యాలీ నిర్వహించి ఇంటింటిప్రచారం చేపట్టారు.అనంతరం స్థానిక చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళలర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూటికి 9శాతం ప్రజల సంపదను వాళ్ల శ్రమను దోషి కొంతమంది చేతిలో పెట్టే విధంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు.గత పదేండ్లుగా బీజేపీ కార్మికులు, రైతు , పేదవాళ్లకు వ్యతిరేక విధానాలను అనుసరించడం సిగ్గుచేటన్నారు.ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని పౌరహక్కులను కాపాడుకునేందుకు రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెప్పినప్పుడే మనుగడ ఉంటుందన్నారు.మోడీ మోసపూరిత మాటలతో మత, దేవుళ్ళ సెంటిమెంటుతో ప్రజలను మధ్యపెట్టి మోసగించి మరోసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారన్నారు.బీజేపీకి ఎన్నికల్లో అవకాశమిస్తే ఎమర్జెన్సీ తలపించే విధంగా పాలన ఉంటుందన్నారు.బీజేపీ నియంతగా పాసిస్ట్ ఆలోచనతో పరిపాలన కొనసాగిస్తుందని తెలిపారు. దేశంలో ఏ పార్టీ మిగలకుండా బీజేపీకి ఎవరు వ్యతిరేకంగా మాట్లాడిన జైలులో ఉండాలన్నారు.ఒకే పార్టీ ఒకే మతం అనే నినాదంతో బీజేపీ కండువా కప్పుకోకుంటే జైలులో ఉండాలనే ఆలోచనతో వ్యవహరిస్తుందని విమర్శించారు.రాష్ట్రంలో పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజా సమస్యలను విస్మరించి అంకారపూరితంగా పరిపాలన కొనసాగించిందన్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన డిమాండ్ చేశారు.అనంతరం సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ మాట్లాడుతూ దేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న ఈ సమయంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. పూటకో పార్టీలు మార్చే నాయకులను ఓడించాలని, మునుగోడు నియో జకవర్గవెనుకబాటుకు కారణం గత పాలకులే కారణమని తెలిపారు.మూసీ నది ప్రక్షాళన చేయాలని పాదయాత్రలు,సాగు,త్రాగునీరు కోసం పోరాటాలు నిర్వహించడంలో కమ్యూనిస్టులు కీలకపాత్ర పోషించారని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ఇండ్ల స్థలాల కోసం, కార్మికుల కోసం, గీత కార్మికుల సమస్యల కోసం, పేద ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడింది కమ్యూనిస్టు లేనన్నారు. దేశంలో భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా మార్చి, ఆ స్థానంలో మనుధర్మాన్ని తిసుకోచ్చి ఫ్యూడల్ పద్ధతులు ప్రవేశ పెట్టడం కోసం బీజేపీ కషి చేస్తుందని, దీని ద్వారా కుల, మత, ప్రాంత విద్వేషాలు సష్టిస్తుందన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ ఆలోచనలకు అడ్డుగా ఉన్న భారత రాజ్యాంగాన్ని మార్చడమే ధ్యేయంగా బీజేపీ పనిచేస్తుందన్నారు. ఇప్పటికే సిఏఏ, పౌరసత్వరద్దు, జ్యోతిష్యశాస్త్ర అమలు, విద్యా కాషాయీకరణ, ఈడీ, సీబీఐ లాంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను బెదిరించడం, వారిని లొంగదీసుకోవడం, మేధావులను జైళ్లలోపెట్టడం లాంటి వాటిని బలవంతంగా అమలు చేస్తుందన్నారు. భువనగిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థిగా ఉన్న బూర నర్సయ్యగౌడ్ భువనగిరి పార్లమెంటు పరిధిలో చేసిన అభివద్ధి చూయించి ప్రజల్ని ఓట్లు అడగాలన్నారు.నిరంతరం నిజాయితీగా, నికరంగా, అవినీతికి తావులేకుండా ప్రజాసమస్యలపై పోరాడే తమ ను ఆశీర్వదించి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి , ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ, డీవైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్, డీవైఎఫ్‌ఐ రాష్ట్ర నాయకులు గడ్డం వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు వెంకట రమణారెడ్డి, పద్మ, కొండ వెంకన్న , మునుగోడు మండల కార్యదర్శి మిర్యాల భరత్, సహాయ కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు, మండల కమిటీ సభ్యులు యాస రాణి శ్రీను, వేముల లింగస్వామి, సాగర్ల మల్లేష్, యాట యాదయ్య కట్ట లింగస్వామి, యాస రాణి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



అవకాశవాదులకు, మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాడేది ఎర్రజెండానే

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి.

చండూరు :అవకాశవాదులకు అవకాశం, మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాడేది ఎర్రజెండా మాత్రమేనని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు.నల్లగొండ జిల్లా మునుగోడులో కళాబందం ప్రారంభమై బోడంగిపర్తి తస్కానిగూడెం, చండూరు, బంగారిగడ్డ,దోనిపాముల, నేర్మట, కొండాపురం, గట్టుప్పల్, తెరట్‌పల్లి, వెల్మకన్నె గ్రామాల మీదుగా పర్యటించింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్‌ను పార్లమెంట్‌కు పంపాలని కోరారు.భువనగిరి గడ్డపైన సీపీఐ(ఎం) గెలిస్తే ప్రజల పక్షాన పార్లమెంటులో ప్రజా గొంతుకై కమ్యూనిస్టులు వినిపిస్తారని తెలిపారు. పది సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో బీజేపీ విఫలమైందని విమర్శించారు.. ఈ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రైవేట్ పరం చేస్తూ దేశంలో ఎన్నడూ లేని విధంగా నిరుద్యోగ్యాన్ని పెంచిపోషించిందన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేసిన చరిత్ర ఎర్రజెండాకు ఉందన్నారు.భువనగిరి పార్లమెంట్ పరిధిలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో ఒకపక్క ధనబలంతో వస్తున్న అభ్యర్థులకు, మరోపక్క ప్రజల బలంతో వస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థికి జరుగుతున్న యుద్ధంలో ఎగిరేది ఎర్రజెండా అని దీమా వ్యక్తం చేశారు. పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగితే, పేద ప్రజలకు అండగా ఉండి పేద ప్రజల న్యాయం కోసం పోరాడే ఎర్రజెండా పక్షాన నిలిచి, ప్రజలు పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్మికులు, కర్షకులు కొట్లాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తూ పెట్టుబడుదారులకు కొమ్ముగాసే విధంగా బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను ఎత్తివేసేందుకు కుట్ర పన్నడం సిగ్గుచేటని అన్నారు. రాజ్యాంగం రక్షించాలన్నా, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్న కేంద్రంలో బీజేపీని సాగనంపాలని కోరారు.దేశాన్ని హిందూ దేశంగా మార్చి మనువాద రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తున్నారని తెలిపారు.రాముడి పేరుతో బీజేపీ రాజకీయాలు చేస్తూ, కులమతాల మధ్య చిచ్చులు పెట్టి, మత విద్వేషాలను రెచ్చగొడుతూ హిందుత్వ పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు.



ప్రజా పోరాటాల ద్వారా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా

సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్

ప్రజా పోరాటాల ద్వారా నియోజకవర్గ సమగ్రాభివద్ధికి కషి చేస్తానని సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ అన్నారు. ప్రచారంలో ఆయన మాట్లాడుతూ తనకు ఓటేసి గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివద్ధిలో ముందుంచడానికి కషి చేస్తానన్నారు. రైతాంగానికి గిట్టుబాటు ధర కావాలని కాలువలు పూర్తి కావాలని మద్దతు ఇవ్వాలని, పండించిన ధాన్యాన్ని ఏ గ్రేడ్ కింద కొనుగోలు చేయాలని అనేక ఉద్యమాలు నిరంతరం నిర్వహిస్తున్న పరిస్థితి ఉన్నదన్నారు.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఈ ప్రాంతం పట్ల అవగాహన లేని వాళ్ళు, ప్రజలతో ఎలాంటి సంబంధాలు లేని వాళ్ళు అసలు రాజకీయాలకు సంబంధం లేని వాళ్ళు కూడా డబ్బు బలంతో ఎన్నికల్లో తలబడుతున్నారని తెలిపారు.ఈప్రాంత ప్రజల సమస్యలపై అవగాహన ఉన్నవాడినని తెలిపారు..

ఎర్రజెండా గత చరిత్రను పునరావతం చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడే ఎర్రజెండ చరిత్రను పునరావతం చేయడానికి కార్మికులు, కర్షకులు నడుం బిగించి భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఎర్రజెండాకు పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా కార్యకర్తలు గ్రామ గ్రామాన ఎర్రజెండా



చేసిన పోరాటాలను ప్రజలకు వివరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రైతంగ సాహిత పోరాటంలో కమ్యూనిస్టులు వీరవచిత పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేశారు. భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం జరిగిన రైతాంగ సాయుధ పోరాటంలో ఎంతోమంది కమ్యూనిస్టులు ప్రాణాలర్పించారని చెప్పారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో నవభారత నిర్మాత జవహర్లాల్ నెహ్రూ కంటే అత్యధిక ఓట్లు సాధించిన వ్యక్తి రావి నారాయణరెడ్డి అని అన్నారు. అలాంటి ఘనమైన చరిత్ర కలిగిన ఈ ప్రాంతంలో కమ్యూనిస్టుల పాత్ర ఏందో ప్రజలందరికీ తెలుసన్నారు. మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం, పీఎన్‌ఎం రాష్ట్ర కార్యదర్శి కట్టా నర్సింహ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, డీవైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, నియోజకవర్గ సోషల్ మీడియా బాధ్యులు జెర్రిపోతుల ధనంజయగౌడ్, డీవైఎఫ్‌ఐ రాష్ట్ర నాయకులు గడ్డం వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు వెంకటరామిరెడ్డి, ఎండి సలీం తుమ్మల పద్మ, గీత కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న, చిట్టిమల్ల లింగయ్య, కుంభం కష్టారెడ్డి, సీఐటీయూ జిల్లా నాయకులు పోలీస్ సత్యనారాయణ, మన్యం భిక్షం తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు

నవతెలంగాణ-మోత్కూర్



కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షంతో తడసి, కొట్టుక పోయి, నష్ట పోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు సోమవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే చాలామంది రైతులు దళారులకు అమ్మి నష్టపోయారని, దాదాపు నెల రోజులుగా కొనుగోలు కేంద్రాలలో దాన్యాన్ని పోసి కొనుగోళ్ల కోసం ఎదిరు చూస్తున్నారని అన్నారు. సకాలంలో కొనుగోళ్లు ప్రారభించక పోవడంతో అకాల వర్షాలతో రైతులకు నష్టం జరుగుతుందన్నారు. వెంటనే తడసిన దాన్యాన్ని కూడా ఏ గ్రేడ్‌లో కొనుగోలు చెయ్యాలని కోరారు. అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లో అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం, నాలుగు నెలలు గడుస్తున్నా, ఇచ్చిన అమలు చేయడంలో విఫలమౌతుందని అన్నారు.

ఉపాధి కూలీలతో కలిసి కరపత్రం విడుదల



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని గుండ్లగూడెం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు కోరుతూ ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉపాధి కూలీలతో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకాంటి పావులు కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉపాధి పని ప్రవేశపెట్టింది యూపీఏ వన్ గవర్నమెంట్‌లో సీపీఐ(ఎం) 64 మంది ఎంపీలు దీని పెట్టిన ఫలితంగా ఈరోజు నిరుపేదలకు ఉపాధి కల్పించబడుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం అధ్యక్షులు మిట్ట శంకరయ్య, వీరసరపు అంజయ్య, బింగి చంద్రయ్య, వీరసరపు చంద్రయ్య, వార్డ్ నెంబర్ లక్ష్మి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లెనిన్ జయంతి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

లెనిన్ 154వ జయంతిని పురస్కరించుకొని సీపీఐ(ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవాన్ని పోచంపల్లి పట్టణంలో సోమవారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ జండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. భారత దేశ విముక్తికై, పీడిత ప్రజల స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకై, వర్గ రహిత సమాజ నిర్మాణమైన ధ్యేయంగా 1969 లో సిపిఐ(ఎంఎల్) ఆవిర్భవించిందన్నారు. కమ్యూనిస్టులకు, విప్లవకారులకు ఓట్లేసి గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి పట్టణ నాయకులు పి సతీష్, మహేందర్ ,సాయినాథ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: విడిత ప్రజల విముక్తి, సమాజ స్థాపన లక్ష్యంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆవిర్భవించిందని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో సోమవారం పార్టీ కార్యాలయం వద్ద లెనిన్ 154వ జయంతి, సీపీఐ(ఎంఎల్) ఆవిర్భావం పురస్కరించుకొని పార్టీ సభ్యులు అరుణ పతాకాన్ని ఎగురవేసి, కామ్రేడ్ లెనిన్‌కు మౌనంపాటించి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, కళ్లెపు ఆడ వెయ్య, నేరేడు స్వామి, మామిడాల సోమయ్య, మామిడాల బాల మల్లేష్ఐ,ఎఫ్టియు జిల్లా నాయకులు పంజాల మురళి ,ఇక్కిరి సిద్ధులు, పివైఎల్ జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిగూడెంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ యు జయమ్మ మాట్లాడారు. చిన్నారులకు ప్రాథమిక విద్య కీలకమన్నారు. ఐదు సంవత్సరాల వరకు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలోనే ఉంచాలన్నారు. బాల్య సంరక్షణ విద్య, పౌష్టికాహారం, ప్రిస్కూల్, అసైన్‌మెంట్ గురించి పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నాగేశ్, అంగన్‌వాడీ ఆయా టి.లక్ష్మీ, స్కూల్ వాలంటీర్ సుప్రజ, గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

సమాజ చైతన్యంలో కవులు, కళాకారుల పాత్ర కీలకం



- ప్రముఖ వాగ్గేయకారుడు, కవిరాజ్ సాహితీ పురస్కార గ్రహీత శ్రీ సిద్ధార్థ

నవతెలంగాణ-సూర్యాపేట

సమాజాన్ని చైతన్యపరచడంలో కవులు, కళాకారులది ప్రముఖ పాత్ర అని ప్రముఖ వాగ్గేయకారుడు, కవిరాజ్ సాహితీ పురస్కార గ్రహీత శ్రీ సిద్ధార్థ అన్నారు.ఆదివారం రాత్రి స్థానిక సుధాబ్యాంక్ ఆడిటోరియంలో మనం వికాస వేదిక అధ్యక్షుడు, సాహితీప్రియులు పెద్దిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కవిరాజ్ 56వ కవి సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.నాటి తెలంగాణ సాయుధ పోరాటం మొదలుకొని నిన్నటి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు కవులు, కళాకారులు తమ కవితల ద్వారా రచనల ద్వారా ప్రజలను చైతన్యం చేశారన్నారు.కవి సమ్మేళనాలు ఏదో ఒక సంవత్సరం, రెండు సంవత్సరాలు నిర్వహించి వదిలేస్తారని, 56 ఏండ్లుగా కవిరాజ్ కవి సమ్మేళనాలు నిర్వహించడం కవిరాజ్ గొప్పతనానికి, సాహిత్య అభిలాషకు నిదర్శనమన్నారు. తన కలం ద్వారా ఎన్నో కవితలను రాసిన కవిరాజ్ కవి సమ్మేళనాలను ప్రతి ఏటా మనం వికాస్ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి కవి సమ్మేళనాలు కొత్త కవులకు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తాయన్నారు. జిల్లా వ్యాప్తంగా హాజరైన కవులు తమ కవిత్వాలను గద్య పద్య రూపంలో వినిపించారు.అనంతరం ప్రముఖ వాగ్గేయకారుడు, కవి శ్రీ సిద్ధార్థకు కవిరాజ్ 56వ పురస్కారాన్ని కవిరాజ్ చేతుల మీదుగా అందజేసే సత్కరించారు. అలాగే ప్రముఖ కవి, కవిరాజ్‌ను కవులంతా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మనం వికాస్ వేదిక అధ్యక్షులు, సాహితీ ప్రియులు పెద్దిరెడ్డి గణేష్, వికాస్ విద్యాసంస్థల చైర్మెన్ కట్టెకోల రాందాస్, ప్రముఖ వ్యాపారవేత్త గండూరి శంకర్, ప్రముఖ కవులు బెల్లి యాదయ్య, పునాస వెంకట్, పుప్పాల కృష్ణమూర్తి, వేముల వెంకటేశ్వర్లు, జి వెంకటేశ్వర్లు, తూల శ్రీనివాస్, శీల అవిలేను, సరికొండ నరసింహారాజు, ఏబె ల్ శశి, డాక్టర్ బంటు కృష్ణ, జి వెంకట కృష్ణమాచార్యులు, ఎంసీ రోజా, చకిలం కవిత, మనం వికాస్ వేదిక సభ్యులు, ప్రముఖ న్యాయవాది జె.శశిధర్, గెల్లీ అంజన్ ప్రసాద్, చిటిపాక వీరయ్య, సీనియర్ ఆర్టిస్టు శిరం శెట్టి ఆనంద్, బొల్లెద్దు వెంకటరత్నం, కోక రంజిత్, దైదవెంకన్న, పోతుగంటి వీరాచారి తదితరులు పాల్గొన్నారు. కవితలు చదివినవారిలో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ఉమ్మెంతల శ్రీహరి రావు స్మారక బహుమతులు బహుమతి ప్రదాత, న్యాయవాది జే.శశిధర్ ఆధ్వర్యంలో ప్రదానం చేశారు.

అందరికీ అందుబాటులో ఉండే నాయకుడు వేణారెడ్డి

- మాజీ మంత్రి సీనియర్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ 35 ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీలో నిజాయతీ, నిబద్ధత సేవలందిస్తున్న నాయకుడు కొప్పుల వేణారెడ్డి అని మాజీమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామిరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొప్పుల వేనారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రెడ్‌హౌస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేణారెడ్డితో 50 సంవత్సరాలుగా అనుబంధం ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డితో సహా అనేకమంది ముఖ్యమంత్రులు, మంత్రులు వేనారెడ్డిని పేరు పెట్టి పిలుస్తారని గుర్తు చేశారు. కాంగ్రెస్ కాకుండా అన్ని రాజకీయ పార్టీలతో సత్సంబంధాలు కలిగిన నాయకుడు పేర్కొన్నారు. సూర్యాపేట, తుంగతుర్తి రెండు నియోజకవర్గాల్లో ప్రతి గ్రామంలో 50 మందిని పేరు పెట్టి పిలువగల మేదా సంపన్నుడు వేణారెడ్డి అని కొనియాడారు.పదేండ్లు పార్టీ అధికారంలో లేకున్నా కార్యకర్తలను, నాయకులను కంటికి రెప్పల కాపాడుకున్న ఘనత ఆయనదేనన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, కౌన్సిలర్లు బైరు శైలేందర్, నాయకులు చకిలం రాజేశ్వర్‌రావు, ధరావత్ వీరన్ననాయక్, పోలగాని బాలుగౌడ్, రుద్రంగి రవి, మాద నవీన్, రావుల రాంబాబు, వీర్ల వాసు, పోలేపోయిన నర్సయ్యయాదవ్, ఆలేటి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలు దుర్మరణం

నవతెలంగాణ-మునగాల

మండలంలోని ముకుందాపురం సమీపంలో 65వ జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలు దుర్మరణం చెందారు. ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా వైరా మండలం సోమవరం గ్రామానికి చెందిన సామినేని నవీన్‌రాజ్ (29)అతని బార్గవి(27) హైదరాబాద్ నుంచి విజయవాడకు కారులో వెళ్తున్నారు.మార్గమధ్యంలోకి రాగానే కారు అదుపుతప్పి ఆగి వున్న కంటైనర్ లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. కారు మొత్తం లారీ కిందికి దూసుకెళ్లింది.ఈ ప్రమాదంలో వారిద్దరు అక్కడికక్కడే మృతిచెందారు.మృతుడు నవీన్‌రాజ్ విజయవాడలో ప్రయివేటు లెక్చరర్‌గా భార్య బార్గవి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నట్టు తెల్సింది.వీరికి గతేడాది వివాహమైనట్టు సమాచారం.అతివేగం,నిద్రమత్తే ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు.స్థానిక పెట్రోల్ బంక్ సిబ్బంది ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రానున్న ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-మునగాల



రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీని ప్రభుత్వాన్ని ఓడించాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు.సోమవారం అమర వీరుల స్మారక భవనంలో వీరబోయిన వెంకన్న అధ్యక్షతన పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ దేశంలో దేశ సమైక్యతకు సమగ్రతకు ముప్పు తెస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని సూచించారు.బీజేపీ ప్రభుత్వం దేవుళ్ల పేరిట ప్రజలను విభజిస్తూ పాలి స్తుందన్నారు.బీజేపీ మరోసారి అధికారం వస్తే రాజ్యాంగాన్ని మార్చి దాని స్థానంలో మనువాదాన్ని తీసుకొచ్చే ప్రమాదం ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వం ఈ 10 ఏండ్ల కాలంలో రైతు వ్యతిరేక విధానాలను నల్లచట్టాలను కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేస్తుందని విమర్శించారు.ప్రభుత్వ రంగసంస్థలను కార్పోరేటర్లకు అప్పనంగా అప్పజెప్పిందని విమర్శించారు.నిత్యావసర సరుకుల ధరలను పెంచుతూ ప్రజలపై భారాలు మోపుతుందని ఆవేదన వ్యక్తంచేశారు.బీజేపీ ప్రభుత్వంలో ధనవంతులు మరింత ధనవంతులు అయ్యారని పేదలు మరింత పేదలుగా ఉన్నారన్నారు.దేశ సంపదను ఆధాని,అంబానీలకు దోచుపెడు తుందన్నారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,మండల కార్యదర్శి చందా చంద్రయ్య,పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం,జూలకంటి విజయలక్ష్మి, షేక్ సైదా,దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి,గోపయ్య,వెంకటాద్రి, జ్యోతి, వెంకటకోటమ్మ వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, గురవయ్య,రమేష్, రామకృష్టారెడ్డి,పాల్గొన్నారు.

మోత్కుపల్లిని పరామర్శించిన మందకృష్ణ



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మాజీ మంత్రి, ఆలేరు మాజీ శాసనసభ్యులు, మోత్కుపల్లి నరసింహులు తెలంగాణ రాష్ట్రంలోని మాదిగ సామాజిక వర్గానికి,కాంగ్రెస్ పార్టీ రెండు ఎంపీ టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఒకరోజు దీక్షకు చేపట్టగా, బీపీ డౌన్ అయి షుగర్ లెవెల్స్ పడిపోవడంతో వెల్నెస్ హాస్పటల్లో చేరి ట్రీట్మెంట్ తీసుకున్న అనంతరం తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా సోమవారం ఎమ్మార్పీఎస్, వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ, మోత్కుపల్లి ఇంటికి వెళ్లి పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ మాదిగ జాతి పక్షాన గొంతు విప్పి పోరాడుతున్న మోత్కుపల్లిని మందకృష్ణ అభినందించారు. అనంతరం పలుఅంశాలపై చర్చించుకున్నారు.